

సూర్య — నేటి దినపత్రిక

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

www.suryaa.com

12 జులై 2025 పేజీలు : 08 శనివారం


- టీడీపీలో చేరిన జిల్లా జడ్పీ వైస్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి
- ప్రసన్న డర్టీ కామెంట్స్‌కు నిరసనగా.. వైసీపీకి బైబై చెప్పి టీడీపీలో చేరుతున్న మహిళా ప్రజా ప్రతినిధులు
- మహిళలను గౌరవించలేని వైసీపీలో ఉండలేమంటూ తెగేసి చెబుతున్న వైనం
- టీడీపీ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీలోకి చేరిక




# వైసీపీకి భారీ ఎదురుదెబ్బ

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

ఉమ్మడి నెల్లూరు జిల్లాలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి భారీ ఎదురు దెబ్బ తగిలింది. జిల్లా జడ్పీ వైస్‌చైర్మన్, ఇందుకూరుపేట జెడ్పీటీసీ శ్రీహరి కోట విజయలక్ష్మి, ఆమె భర్త దాదాపు వెయ్యి మంది కార్యకర్తలతో తెలుగుదేశం పార్టీలో చేరారు. మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిపై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ.. వైసీపీలో ఇమడలేక తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ మేరకు శుక్రవారం మధ్యాహ్నం జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, ఎంఎల్ఏ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. అబ్దుల్ అజీజ్ వారికి కండువాలు వేసి సాధారంగా ఆహ్వానించారు.

**బైబై చెబుతున్న మహిళా నేతలు :**

జుగుప్సాకర కామెంట్స్ నేపథ్యంలో, ఇంటా బయట అప్రతిష్ట పాలైన ప్రసన్న.. సొంత పార్టీ మహిళా ప్రజాప్రతినిధుల నుంచి తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్నారు. మహిళలను అగౌరవ పరిచేలా మాట్లాడే ప్రసన్న నాయకత్వంలో పని చేయలేమంటూ విడవలూరు మండలం ఊటుకూరు పెద్ద పాళెం సర్పంచ్ మేకల ప్రసన్న వైసీపీకి రాజీనామా చేసి 24 గంటలు గడవకముందే.. శుక్రవారం ఉమ్మడి నెల్లూరు జిల్లా పరిషత్ వైఎస్ చైర్‌పర్సన్, మత్స్యకార సామాజిక వర్గానికి చెందిన శ్రీహరికోట విజయలక్ష్మి వైసీపీకి రాజీనామా చేసి వెయ్యి మంది అనుచరులతో టీడీపీ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిల సమక్షంలో

-మిగతా 2లో

## ఏ ఒక్క కార్యకర్తకు అన్యాయం జరగదు

- ప్రతి ఒక్కరిని కాపాడుకుంటాం.. అండగా నిలుస్తాం
- పార్టీలో అందరికీ ప్రాధాన్యత ఉంటుంది
- పార్టీ కుటుంబం లాంటిది.. చిన్న చిన్న సమస్యలను పరిష్కరించుకొని ముందుకు సాగాలి

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

తెలుగుదేశం పార్టీ ఒక కుటుంబం లాంటిదని, కుటుంబంలో ఏవైనా చిన్న చిన్న సమస్యలు ఉంటే పరిష్కరించుకొని ముందుకు సాగాలని టీడీపీ నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షులు, రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అన్నారు. కార్యకర్త ఆత్మహత్యాయత్నంపై ఆయన మాట్లాడుతూ.. ఏ ఒక్క కార్యకర్తకు అన్యాయం జరగదని వ్యాఖ్యానించారు. ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి కూడా హాస్పిటల్‌కి వెళ్లి సదరు కార్యకర్తను పరామర్శించి అన్ని సదుపాయాలు కల్పించి వచ్చాం న్నారు. కొత్తవారు పార్టీలో చేరినప్పుడు పాతవారితో సర్దుకోవడం కొంచెం ఇబ్బందిగానే

-మిగతా 2లో



# నెల్లూరును స్మార్ట్ సిటీగా మార్చడమే లక్ష్యం




- మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ కార్పొరేషన్ అధికారులతో అభివృద్ధి పనులపై సమీక్ష
- త్వరలో రూ.830 కోట్లతో కార్పొరేషన్‌కు అభివృద్ధి పనులు
- అమృత్ స్కీం కింద ప్రతి ఇంటికి మంచినీటి కుళాయిలు
- నగరంలోని 13 హైస్కూల్‌ను వీఆర్‌సీ తరహాలో ఆధునికరిస్తాం
- ఎవరైనా ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే చర్యలు తప్పవు

**నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :**

నెల్లూరును స్మార్ట్ సిటీగా మార్చే దిశగా అడుగులు వేస్తున్నామని రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారా యణ తెలిపారు. శుక్రవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో కార్పొరేషన్ అధికారుల తో, సిటీ టీడీపీ నేతలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం మంత్రి నారాయణ మాట్లాడారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ అటు



సంక్షేమం, ఇటు అభివృద్ధిని సమపాళ్లలలో కూటమి ప్రభుత్వం అందిస్తుందన్నారు. నెల్లూరు నగర కార్పొరేషన్లోనే రూ. 830 కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలియజేశారు. డ్రైనల్లో పూడికతీత పనులు చేపట్టామన్నారు. అక్టోబర్ 1వ తేదీకి అన్ని పనులు కూడా ప్రారంభమవుతాయన్నారు. అమృత్ స్కీం కింద ప్రతి ఇంటికి మంచినీటి కుళాయిలు అందిస్తామని, ఏడాదిలోపు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు కూడా పూర్తి చేస్తామని వెల్లడించారు. సిటీలోని

-మిగతా 2లో

# రెవెన్యూ క్రీడల ప్రారంభోత్సవం



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :**

రెవెన్యూ క్రీడలను ఉద్యోగులు స్ఫూర్తిగా తీసుకుని క్రీడలను తమ జీవితంలో ఒక భాగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో 10వ జిల్లా రెవెన్యూ

## నెల్లూరును స్మార్ట్ సిటీగా మార్చడమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

13 హైస్కూల్స్‌ను డిసెంబర్ కల్లా వీఆర్‌సీ తరహాలోనే ఆధునీకరిస్తామని మంత్రి తెలిపారు. 9వ డివిజన్లో 22 ఎకరాల్లో మార్కెట్ ఏర్పాటు చేస్తామని, అదే విధంగా అల్లిపురం డంపింగ్‌యార్డ్‌లో అన్ని హంగులతో పార్కు ఏర్పాటు చేస్తామన్నారు. పినాకినిలో వాటర్ స్పోర్ట్స్‌కి ప్లాన్ చేస్తున్నామన్నారు. ఎవరైనా ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే తిరిగి తీసు కుంటామని హెచ్చరించారు. సమీక్షలో కార్పొరేషన్ కమీషనర్ నందన్, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, టీడీపీ సీనియర్ నేత వేమిరెడ్డి విజయ భాస్కర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్ళ పాక అనూరాధ, మాజీ జెడ్పీటీసీ విజేతా రెడ్డీ, టీడీపీ నగర అధ్యక్షులు మామిడాల మధు, టీడీపీ నేతలు పాల్గొన్నారు.

## ఏ కార్యకర్తకు అన్యాయం జరగదు

(మొదటి పేజీ తరువాయి)

ఉంటుందని, రెండు మూడు రోజుల్లో సర్దుకుంటాయన్నారు. కార్యకర్త చేసిన త్యాగాలను ఎట్టి పరిస్థితుల్లో మర్చిపోమన్నారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. టీడీపీలో ఏ కార్యకర్తకు అన్యాయం జరగదని, ప్రతి ఒక్కరికి తగిన ప్రాధాన్యత ఉంటుందన్నారు. కార్యకర్త ఇమామ్ బాషా.. కొంచెం ఎమోషనల్ అవడం వల్ల ఇలాంటిది జరిగిందని, అన్ని సర్దుకుంటున్నాయన్నారు. స్థానికంగా ఉన్న నాయకులతో చిన్న సమస్యల కారణంగా ఇది చోటు చేసుకుందని వివరించారు. సదరు కార్యకర్తకు హార్ట్ ఆపరేషన్ కూడా తామే చేయించామని వెల్లడించారు. కాబట్టి ఏ కార్యకర్తను తక్కువ చేసి చూడడం జరగదని, ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత ఉంటుందన్నారు.

# ఘనంగా రెవెన్యూ క్రీడల ప్రారంభోత్సవం



(మొదటి పేజీ తరువాయి)

క్రీడోత్సవాలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. నేటి నుంచి 13వ తేదీ వరకు జిల్లా రెవెన్యూ ఉద్యోగుల అసోసియేషన్ ఆధ్వర్యంలో పలు అంశాల్లో క్రీడాపోటీలు జరగనున్నాయి. జిల్లా కలెక్టర్ ఆనంద్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాస్, జాయింట్ కలెక్టర్ కార్తీక్, కందుకూరు సబ్‌కలెక్టర్ శ్రీపూజ, రెవెన్యూ అధికారులు ఈ వేడుకల్లో పాల్గొని జ్యోతి ప్రజ్వలన, జాతీయ పతాకావిష్కరణ చేశారు. శాంతి కపోతాలను ఎగరవేశారు. తొలుత క్రీడాకారులు మార్చ్ ఫాస్ట్‌గా అతిథులకు గౌరవ వందనం చేశారు. అనంతరం క్రీడాజ్యోతిని వెలిగించిన కలెక్టర్, ప్రధాన న్యాయమూర్తి లాంఛనంగా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. తన సర్వీసులో తూర్పుగోదావరి జిల్లాలో పని చేసినప్పుడు 2సార్లు రెవెన్యూ క్రీడల్లో పాల్గొన్నానని, ఇప్పుడు మూడోసారి నెల్లూరులో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. నిత్యం పని ఒత్తిడి, సమయానికి భోజనం కూడా లేకుండా రెవెన్యూ ఉద్యోగులు విధులు నిర్వహించాల్సి ఉంటుందని, ఈ క్రీడలతో కాస్త మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. ఈ మూడు రోజులు రెవెన్యూ ఉద్యోగులకు ఎటువంటి సమావేశాలు, టెలీ కాన్ఫరెన్సులు, వీడియో కాన్ఫరెన్సులు ఏమీ పెట్టడం లేదని, ఉద్యోగులందరూ ఉత్సాహంగా ఈ క్రీడల్లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ క్రీడలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ వారంలో కనీసం మూడు రోజులైనా క్రీడలు, వ్యాయామంపై దృష్టి పెట్టి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.

జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ.. దేశానికే రెవెన్యూ వ్యవస్థ తలమానికమన్నారు. దేశానికి తలసరి ఆదాయాన్ని చేకూర్చే శాఖ రెవెన్యూ శాఖ అని, ప్రజలకు ఆపదలొచ్చినా, విపత్తులొచ్చినా ముందుగా కనిపించే వ్యవస్థ రెవెన్యూ వ్యవస్థ అని రెవెన్యూ శాఖ గొప్పతనాన్ని కొనియాడారు. సమాజంలో ప్రజలకు దగ్గరగా పనిచేసే ఉద్యోగులు రెవెన్యూ ఉద్యోగులని, వారి కోసం ప్రత్యేకంగా ఈ క్రీడోత్సవాలు నిర్వహించడం చాలా మంచి నిర్ణయమన్నారు. ఈ క్రీడల స్ఫూర్తితో న్యాయశాఖలోని ఉద్యోగుల కోసం కూడా క్రీడలను నిర్వహించేందుకు ఆలోచన చేస్తామన్నారు. ఇంత గొప్పగా ఈ క్రీడలను నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్, రెవెన్యూ యంత్రాగాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం క్రీడలతో సాధ్యమని, రెవెన్యూ ఉద్యోగులందరూ ఈ క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొనాలని ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాస్ పిలుపునిచ్చారు.

**వాలీబాల్ గేమ్ ఆడి ఉద్యోగుల్లో జోష్ నింపిన కలెక్టర్, జేసీ :**

రెవెన్యూ క్రీడల్లో భాగంగా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ వాలీబాల్ పోటీలను ప్రారంభించి కాసేపు సరదాగా ఆడారు. వీరి ఆటతీరును చూసిన రెవెన్యూ ఉద్యోగులు ఆశ్చర్యపోయారు. కలెక్టర్, జేసీ అద్భుత క్రీడాప్రతిభను చూసిన ఉద్యోగులు చప్పట్లతో తమ హర్షాతిరేఖాలు వ్యక్తం చేశారు. అనంతరం పరుగు పందెం పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో డీఆర్వో హుస్సేన్ సాహెబ్, నెల్లూరు, కావలి ఆర్డీవోలు అనూష, వంశీకృష్ణ, కలెక్టరేట్ ఏవో విజయకుమార్, రెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు అల్లంపాటి పెంచల్‌రెడ్డి, అసోసియేషన్ సభ్యులు, కావలి, నెల్లూరు, ఆత్మకూరు, కందుకూరు డివిజన్ల రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.

# వైసీపీకి భారీ ఎదురుదెబ్బ

(మొదటి పేజీ తరువాయి)

తెలుగుదేశం పార్టీలో చేరడం విశేషం.

ఈ సందర్భంగా టీడీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ.. తెలుగుదేశంలో కార్యకర్తలకు సముచిత గౌరవం ఉంటుందన్నారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిపై వైసీపీ మాజీ ఎంఎల్ఏ ప్రసన్న కుమార్ రెడ్డి నోరు పారేసుకుంటే, టిడిపి అధినాయకత్వం అంతా ఆమెకు అండగా నిలిచిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి భార్య భారతిపై కొందరు కామెంట్స్ చేస్తే చంద్రబాబు ఖండించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. శ్రీహరికోట ప్రసాద్ కుటుంబం గత ఎన్నికల్లో వైసీపీకి ఎంతో కష్టపడి పని చేసిందన్నారు. ఒక మహిళా ఎమ్మెల్యేపై వ్యక్తిగత విమర్శలు చేసిన వైసీపీ పార్టీ నాయకుల ప్రవర్తన నచ్చకే వైసీపీ నుంచి టీడీపీలో చేరుతున్నారని వివరించారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. తన కు మద్దతుగా కొండంత అండగా పలువురు వైసిపి మహి ళా నేతలు ఆ పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి, భర్త ప్రసాద్‌ను ప్రత్యేకంగా అభినందించారు. సభ్య సమాజం తలదించుకునేలా వ్యాఖ్యలు చేసిన ప్రసన్నకు మార్ రెడ్డి నాయకత్వంలో పని చేసేందుకు ఏ ఒక్కరు సిద్ధంగా లేరని స్పష్టం చేశారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి తగిన ప్రాధాన్యత ఉంటుందని, అందరూ సమన్వయంతో పని చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆదేశించారు. అనంతరం ఇందుకూరుపేట జడ్పీటిసి, ఉమ్మడి నెల్లూరు జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ శ్రీహరికోట విజయలక్ష్మి, ఆమె భర్త మాజీ ఎంపీటీసీ ప్రసాద్ మాట్లాడుతూ.. మహిళా ఎమ్మెల్యే అనే గౌరవం కూడా లేకుండా సభ్యత, సంస్కారాలు మరిచి ప్రసన్న మాట్లాడిన మాటలకు నిరసనగా తాము ప్రశాంతమ్మ వద్దకు వచ్చామన్నారు. ఎమ్మెల్యే ప్రశాంతమ్మ ఆధ్వర్యంలో కలిసికట్టుగా పని చేస్తామని స్పష్టం చేశారన్నారు. తాము పార్టీ మారక ముందు నుంచే వైసీపీ నాయకులు తమను ట్రోల్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా దువ్వూరు కళ్యాణ్ రెడ్డి ఆధ్వర్యంలో పని చేశామన్నారు. తనది అమ్ముడుపోయే చరిత్ర కాదన్నారు. గతంలో టిడిపి నుంచి సర్పంచులు, ఎంపీటీసీలను వైసీపీలోకి తీసుకున్నప్పుడు ఎంతిచ్చి కొన్నారో ప్రసన్న సమాధానం చెప్పాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్ రెడ్డి, టిడిపి నేతలు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, కొడూరు కమలాకర్ రెడ్డి, పార్టీ అబ్జర్వర్ పుల్లారెడ్డి, ఇందుకూరుపేట మండలాధ్యక్షుడు పవన్ రెడ్డి, నియోజకవర్గ ముఖ్య నేతలు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాన్ని మరింత మెరుగుపరచాలి



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :**

ప్రాథమిక తరగతుల విద్యార్థినీ విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాన్ని మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు, విద్యా శాఖ అధికారులు అందరూ సమిష్టిగా కృషి చేయాలని కలెక్టర్ ఆనంద్ సూచించారు. శుక్రవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో బడి పిల్లల ప్రావీణ్యత గురించి నిర్వహించిన పరాఖ్ సర్వేక్షన్ సర్వే, 2024 ఫలితాలపై ఉపవిద్యా శాఖ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు, డైట్ అధ్యాపకులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులతో కలెక్టర్ విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి విశేష ప్రాధాన్యతనిస్తుందని అందుకనుగుణంగా మోడల్ స్కూల్ ఏర్పాటు వంటి చర్యలు తీసుకుందన్నారు. ఉపాధ్యాయులు, అధికారులు అందరూ కలిసి మోడల్ స్కూల్లో చదువుతున్న విద్యార్థుల్లో గుణాత్మక మార్పు తెచ్చేందుకు కృషి చేయాలన్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో పిల్లల విద్యా సంబంధ విషయాలపై ప్రత్యేక దృష్టి పెట్టి విద్యార్థుల నాణ్యత ప్రమాణాలను పెంచాలన్నారు. వచ్చే విద్యా సంవత్సరంలో మోడల్ స్కూల్స్‌లో చేర్పించేందుకు తల్లిదండ్రులు ఉత్సాహపడేవిధంగా వాటిని తయారు చేయాలన్నారు. ప్రజాభిప్రాయానికి అదే గీటురాయన్నారు. ఉపాధ్యాయులందరూ దీనిని ఒక సవాల్‌గా స్వీకరించి కృషి చేస్తే ఫలితాలు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. అనేక సవాళ్లతో కూడిన విద్యావ్యవస్థలో అధికారులందరూ విద్యా ప్రమాణాలను పెంచటానికి సమిష్టిగా కృషి చేయాలన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి బాలాజీ రావు మాట్లాడుతూ.. గత సంవత్సరం జిల్లాలోని 108 పాఠశాలల్లో 3, 6, 9 తరగతులకు చెందిన 2,927 మంది విద్యార్థులు, 379 మంది ఉపాధ్యాయులు ఈ సర్వేలో పాల్గొన్నారన్నారు. ఉపాధ్యాయుల ప్రమేయం లేకుండా పిల్లలు స్వతహాగా ఈ సర్వేలో పాల్గొనేలా నిర్వహించామన్నారు. ప్రాథమిక తరగతుల నుండి ఉన్నత పాఠశాల తరగతులకు వచ్చిన విద్యార్థుల్లో కొన్ని అంశాల్లో ప్రావీణ్యత తగ్గటం గమనించామన్నారు. దీనిని అధిగమించేందుకు ప్రస్తుత విద్యా సంవత్సరంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టి కృషి చేస్తామన్నారు. అదేవిధంగా విద్యార్థులందరూ వందశాతం బడికి హాజరయ్యే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో సమగ్ర శిక్ష ఏపీసీ వెంకట సుబ్బయ్య, ఇతరులు పాల్గొన్నారు.

## ఆర్ఈహెచ్ రీ హ్యాబిటేషన్ సెంటర్, సూపర్ కిడ్స్ స్కూల్ ప్రారంభం



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** స్థానిక రామ్మూర్తి నగర్ ఒకటో వీధిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్ఈహెచ్ రీ హ్యాబిటేషన్ సెంటర్, సూపర్ కిడ్స్ స్కూల్‌ను శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్టీసీ రీజనల్ చైర్మన్ సన్నపరెడ్డి సురేష్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానసిక ఎదుగుదల సరిగా లేని పిల్లల కోసం ఆర్ ఈహెచ్ రీ హ్యాబిటేషన్ సెంటర్, సూపర్ కిడ్స్ స్కూల్ ను ఏర్పాటు చేయటం ఎంతో శుభ పరిణామమన్నారు. ఎంతోమంది చిన్నారులకు ఈ పాఠశాల ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. డాక్టర్ రావూరు అశోక్ మాట్లాడుతూ ఇప్పటికే ఒంగోలు, తిరుపతిలో తమ రీ హాబిటేషన్ సెంటర్ సూపర్ కిడ్స్ స్కూల్స్ తమవి ఉన్నాయని నెల్లూరులో కూడా సేవలందించాలన్న లక్ష్యంతో దీనిని ప్రారంభించామన్నారు అనంతరం బిజెపి స్టేట్ ఈసీ మహిళా నేత అంచి పాకు కమల ప్రసంగించారు. కార్యక్రమంలో రావూరు హేమ, గువ్వల అశోక్ ఇంటర్నేషనల్ తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమల సహకారంతో ముత్తుకూరుకు మౌలిక సదుపాయాలు

## సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** పరిశ్రమల సహకారంతో ముత్తుకూరుకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించబడతాయని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే ముత్తుకూరులో పర్యటించారు. ముత్తుకూరునుదత్తత తీసుకున్న సందర్భంగా అదానీ కృష్ణపట్నం పోర్టుచేయాల్సిన అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అధికారులు, ముత్తుకూరు గ్రామ నాయకులతో సమీక్షచేశారు. ముత్తుకూరులో అస్తవ్యస్తంగా మారిన డ్రైనేజీ వ్యవస్థను గాడిలో పెట్టడంపై ప్రధానంగా దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. ప్లాస్టిక్ రహిత ముత్తుకూరును తీర్చిదిద్దే బాధ్యత తమదని పేర్కొన్న పోర్టు ప్రతినిధులు ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు. ముత్తుకూరుతో పాటు కృష్ణపట్నం, గోపాలపురంల అభివృద్ధి బాధ్యత తమదేనన్న అదానీ కృష్ణపట్నం పోర్టు తెలియజేసింది. డంపింగ్ యార్డు, స్టేడియం, కళ్యాణమండపం నిర్మించే ప్రాంతాలతో పాటు వసతులు కల్పించాల్సిన శ్మశానాన్ని ఎమ్మెల్యే సోమిరెడ్డి పరిశీలించారు. ఆయనతోపాటు అదానీ కృష్ణపట్నం పోర్టు కార్పొరేట్ ఎఫైర్స్ హెడ్ కేఎం రామ్, సిఎస్ఆర్ విభాగం అధికారులు ఉన్నారు. పనుల వేగవంతానికి అధికారులు, పోర్టు ప్రతినిధులు, స్థానిక నేతలతో కమిటీ వేస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. తదుపరి ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుఆలోచనలతో చేపట్టిన పీ4 కార్యక్రమం అద్భుత ఫలితాల దిశగా సాగుతోందన్నారు. 20 వేల మందికి పైగా జనాభా కలిగిన ముత్తుకూరు మేజర్ పంచాయతీని దత్తత తీసుకోవడంతో పాటు కృష్ణపట్నం, గోపాలపురం అభివృద్ధి బాధ్యత చేపట్టిన అదానీ కృష్ణపట్నం పోర్టు యాజమాన్యానికి ధన్యవాదములు తెలియజేశారు. ముత్తుకూరులో స్టేడియం, డంపింగ్ యార్డ్ నిర్మాణం, శ్మశానం అభివృద్ధి, సోలార్ లైటింగ్ ఏర్పాటుపై పోర్టు ప్రతినిధులతో కలిసి అధికారులతో చర్చించినట్లు ఎమ్మెల్యే చెప్పారు. గత ప్రభుత్వంలో ముత్తుకూరులో నిర్మించిన డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందనిధనార్జనే ధ్యేయంగా ప్రణాళిక రహితంగా నిర్మించిన డ్రైన్లు నిరుపయోగంగా మారినట్లు ఎమ్మెల్యే విమర్శించారు. మురుగునీరు ఎక్కడికక్కడ పేరుకుపోయి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. భూములు అప్పగిస్తే డంపింగ్ యార్డు, స్టేడియం నిర్మాణ పనులు వెంటనే చేపడుతామని కృష్ణపట్నం పోర్టు హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. శ్మశానం అభివృద్ధి పనులను కూడా వెంటనే చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కోవూరులోని శ్మశానాన్ని మోడల్‌గా తీసుకుని అభివృద్ధి పనులు చేసే విధంగా ఆలోచన చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. డంపింగ్ యార్డులోని చెత్తను లేటెస్ట్ టెక్నాలజీతో ప్రాసెస్ చేస్తామని పోర్టు ప్రతినిధులు వెల్లడించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. కృష్ణపట్నం శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానం నిధులు రూ.5 కోట్లతో రెండు ఎకరాల్లో కళ్యాణ మండపం నిర్మాణం చేపడతామని శాసనసభ్యులు తెలియజేశారు. పీ4 కార్యక్రమంలో భాగంగా అదానీ కృష్ణపట్నం పోర్టు, ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ కంపెనీలు ముందుకు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలోని 10 గిరిజన కాలనీలను పామాయిల్ ఫ్యాక్టరీలు దత్తత తీసుకునేలా కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో అధికార పార్టీ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జనాభా పెరుగుదలపై కలిగే అనర్థాలపై అవగాహన



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ప్రప్రంచ జనాభా దినోత్సవము పురస్కరించుకుని శుక్రవారం పొదలకూరు రోడ్డు నందు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి వి. సుజాత జెండా ఊపి ప్రారంభించినారు. జనాభా పెరుగుదల వలన అనర్థాలు, సురక్షిత మాతృత్వం, వివిధ కుటుంబ నియంత్రణ పద్దతుల పై వైద్య ఆరోగ్య సిబ్బంది నినాదానాలతో ప్రజలకు అవగాహన చైతన్యపరుస్తూ పొదలకూరు రోడ్డు నందలి సారాయి అంగడి సెంటర్ నుండి పొదలకూరు రోడ్డు సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం జెవిఆర్ నగర్ పట్టణ ఆరోగ్య కేంద్రంలో జరిగిన అవగాహనా కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. ఈ సంవత్సరము ప్రపంచ జనాభా దినోత్సవము నినాదమైయన 'ప్రణాళికాబద్దమైన మాతృత్వం కోసం గర్భధారణల మధ్య ఆరోగ్యకరమైన సమయం అంతరం'లపై అర్హులైన దంపతులను గుర్తించి విస్తృత అవగాహన కల్పించవలసినదిగా వైద్య ఆరోగ్య సిబ్బంది ని ఆదేశించారు. ప్రతి గర్భిణీ స్త్రీ ని త్వరిత గతిన గుర్తించి అన్నీ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ప్రభుత్వ ఆసుపత్రి లో సుఖ ప్రసవమయ్యే వరకు పూర్తి భాధ్యత వైద్య ఆరోగ్య సిబ్బంది చెప్పట్టవలసినదిగా ఆదేశించారు. బిడ్డ బిడ్డ కు కనీసం మూడు సంవత్సరాల వ్యవధి కొరకు తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్దతులను దంపతులు ఆచరిచేలా చైతన్యపరచవలసినదిగా పిలుపు నిచ్చారు. డిఎల్ఏటిఓ ఖాదర్ వలి మాట్లాడుతూ.. జనాభా పెరుగుదలను అదుపు చేయుటకు తీసుకోవలసిన జాగ్రతలు వనరుల సమతుల్యం గురించి అవగాహన కల్పించారు. డెమో కె.కనకరత్నం గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేద చట్టం, లింగ నిష్పత్తి సమతుల్యం ఆడ పిల్ల పుట్టుక ఆవశ్యకత పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమములో డిఐఓ డాక్టర్ ఏ ఉమామహేశ్వరి, డిపిఎమ్ఓ డాక్టర్ రమేష్, డి ఏం ఓ‌శ్ఇ హుస్సేనమ్మ, వైద్యాధికారి వీణాభారతి, డిప్యూటీ హెచ్ఈఓ వి.వెంకటేష్, ఏఎంఓ వి నాగార్జున, హెల్త్ సూపర్వైజర్స్ జయలక్ష్మీ, రమణి, కమ్యూనిటి ఆర్గనైజర్ కె.వెంకటేశ్వర్లు పిఏంపి అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ వేణుగోపాల్, కార్యదర్శి జి శేషయ్య, రూడ్స్ ట్రస్ట్ అధ్యక్షులు షేక్ రసూల్, ఆరోగ్యకార్యకార్తలు, ఆశాలు, వివిధ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగు రైతులతో ముఖాముఖి



**దుత్తలూరు/కలిగిరి/వింజమూరు, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి నియోజకవర్గంలో ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్న రైతులతో ఉద్యాన శాఖ సంచాలకులు డాక్టర్ కె శ్రీనివాసులు ముఖాముఖి నిర్వహించారు. కలిగిరి మండలం కొత్తపేట గ్రామ ఆయిల్ ఫామ్ సాగు రైతులతో, దుత్తలూరు మండలం వెంకటంపేట గ్రామ ఆయిల్ ఫామ్ సాగు రైతులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ ప్రభుత్వం ఆయిల్ ఫామ్ సాగుకు అధిక ప్రాధాన్యతనిస్తుందని తెలిపారు 2021, 2022 ఆర్థిక సంవత్సరం నుండి పెండింగ్లో ఉన్న సబ్సిడీ బకాయిలు సుమారు 100 కోట్ల రూపాయలు రైతులకు ప్రభుత్వం విడుదల చేయనుందని తెలిపారు ఆయిల్ ఫామ్ లో ఎకరాకి 57 మొక్కలు చొప్పున ట్రయాంగిల్ పద్ధతిలో లేదా 50 మొక్కలను 9 లి9మీటర్ల చతురస్రాకారంలో నాట వచ్చున్నారు భూసారం యాజమాన్య పద్ధతులు, మొక్క ఎదుగుదల ఆధారంగా నాలుగవ సంవత్సరం దిగుబడి ప్రారంభమవుతుందని తెలిపారు మొదటి కాపులో ఎకరాకు మూడు నుండి నాలుగు టన్నులు ఏడేళ్ల వయసున్న తోటకూ ఎనిమిది నుండి పది టన్నులు దిగుబడి వచ్చే అవకాశం ఉందన్నారు అలాగే పామాయిల్లో అంతర పంటలతో అదనపు ఆదాయాన్ని పొందవచ్చు అన్నారు ప్రతి వేరుశనగ కూరగాయలు పూల మొక్కలు అపరాల వంటి అంతర పంటలు వేసుకుని రైతు అదనపు ఆదాయాన్ని పొందవచ్చు అన్నారు ప్రభుత్వం 50శాతం రాయితీతో ఇండిజెన్స్ ఆయిల్ ఫామ్ సాగుకు నాలుగు సంవత్సరాల పాటు 62,000 ఇంపార్టెంట్ సాగుకు 71000 ఉద్యాన శాఖ ద్వారా అందిస్తుందని తెలిపారు అలాగే యాంత్రికరణ నీటి వసతి పరికరాలకు 20వేల నుండి 1,50,000 వరకు రాయితీ అందిస్తుందని తెలిపారు ఏపీఎంఐపీ ద్వారా డ్రిప్ పరికరాలు 90 శాతం ఐదు ఎకరాలలోపు ఉన్నవారికి ఐదు నుండి పది ఎకరాలు ఉన్నవారికి 70శాతం 10 పైబడిన వారికి 50శాతం రాయితీ అందించడం జరుగుతుందని తెలిపారు అలాగే కలిగిరి మండలం కొత్తపేటగ్రామంలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని తిరిగి ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు అనంతరం ఆయిల్ ఫామ్ నర్సరీలను పరిశీలించారు ఈ కార్యక్రమంలో ఏడిహెచ్ అనురాధ ఉదయగిరి వింజమూరు ఉద్యాన అధికారి జయశ్రీ సాహిల్ 3ఎఫ్ కంపెనీ ఏజీఎం సూర్యనారాయణ ఆర్ ఎస్ కె సిబ్బంది త్రీ ఎఫ్ కంపెనీ ప్రతినిధులు ఆయిల్ ఫామ్ జనరల్ మేనేజర్ పి ప్రసాద్ ఫామ్ సాగు రైతులు తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు అవగాహన కార్యక్రమం




**కావలి, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని ముసునూరు రత్తమ్మ ఫౌండేషన్ అధ్యక్షులు, విశ్రాంతి లెక్చరర్ ఎం.వి. ప్రసాద్ రావు ఆధ్వర్యంలో అంతర్జాతీయ జనాభా దినోత్సవం సందర్భంగా గురుకుల పాఠశాల బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రిన్సిపల్ సుజాత, విశ్రాంతి వసతి గృహ సంక్షేమ అధికారి బాషా ముఖ్యఅతిథులుగా హాజరైనారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ.. ఎకనాలిస్ట్ డాక్టర్ కేసి. జాచరయ్య ప్రపంచ జనాభా 500 కోట్లకు పెరిగిందని జనాభా నియంత్రణ అవసరం అని ఆనాడే తెలిపి ఉన్నారని, ప్రస్తుతం భారత దేశ జనాభా 148 కోట్లకు, ప్రపంచ జనాభా 809 కోట్లు అందువలన అధిక జనాభా వలన ప్రజలు పేదరికము, ఆహారపు కొరత, ఆకలి చావులు, అంటు రోగాలు, లింగ వివక్షత మరెన్నో అధికమైన సమస్యలు తలెత్తుతాయని గతంలోని మేధావులు ఆలోచన ప్రకారం జనాభాను నియంత్రించాల్సింది అవసరం ఎంతైనా ఉందని అని తెలిపారు. సాంకేతిక విద్యతో ఆహార ఉత్తరతులు గణనీయంగా పెంచవలసిన అవసరం ఉందని తెలిపారు. అనంతరం 8,9,10 తరగతుల బాలికలకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. అనంతరం విజేతలకు అతిథుల ద్వారా బహుమతులను పంపిణీ చేయడం జరిగినది.

## విరట్ నగర్ లో డ్రైడే కార్యక్రమం



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని కోటమిట్ట పట్టణ ఆరోగ్య కేంద్రం పరిధిలోని విరాట్ నగర్ ప్రాంతాన్ని 'ఫ్రైడే డ్రైడే సందర్భంగా శుక్రవారం పట్టణ సబ్ యూనిట్ అధికారి ఎస్సి హెచ్ రామారా వుతో కలసి సందర్శించారు. పట్టణ ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన ఆరోగ్య సిబ్బంది, హెల్త్ అసిస్టెంట్ సీఓ ఆ కార్యక్రమంలో పాల్గొని ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో కీటక జనిత వ్యాధుల నియంత్రణ నివారణ చర్యలు ఇంటింటి లార్వా సర్వే, ఫీవర్ సర్వే పరిశీలించారు. ఆ ప్రాంత ప్రజలకు కీటక జనిత వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. కోటమిట్ట ఆరోగ్యకేంద్ర లాబోరటరీని తనిఖీ చేసి కీటకాజానిత వ్యాధుల రికార్డులను పరిశీలించి, వైద్యాధికారితో మాట్లాడి తగు చూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఓ.జయరాం, రిజర్వ్ సబ్ యూనిట్ అధికారి తదితరులు పాల్గొన్నారు.

అందరి సమిష్టి కృషి వల్లే బారాషహీద్ దర్గా..

# రొట్టెల పండుగ విజయవంతం

**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** మత సామరస్యానికి ప్రతికగా నిలిచే బారాషహీద్ దర్గా రొట్టెల పండుగ విజయవంతమైన సందర్భంగా రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ, టీడీపీ నేత వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డిలను క్యాంపు కార్యాలయంలో గంధ నిర్వాహకులు సయ్యద్ గయాజ్, కమిటీ సభ్యులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. కూటమి ప్రభుత్వంలో ఈ సంవత్సరం ఎన్నడూ లేని విధంగా లక్షల్లో భక్తులు విచ్చేసారని ఎవరికీ ఎటువంటి ఇబ్బంది లేకుండా మంత్రి నారాయణ సూచనల మేరకు విజయవంతం చేశామని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణకు పవిత్ర గ్రంధాన్ని అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. రొట్టెల పండుగలో దర్గా కార్యవర్గం ఏర్పాటు చేసి భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా మంత్రి నారాయణ చేసిన సేవలను వారు కొనియాడారు. గతేడాది కంటే ఈ ఏడాది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమ మొక్కులు తీర్చుకున్నారని తెలిపారు. ఆ అల్లా దయతో మంత్రి నారాయణ నిండు నూరేళ్లు సుఖంగా ఉండాలని



వారు కోరారు. ఈ కార్యక్రమంలో మూడవ డివిజన్ మాజీ చైర్మన్ షేక్ బాషా, కార్యవర్గ కార్యదర్శి సయ్యద్ ఖాదర్ బాషా, దర్గా కమిటీ మెంబర్లు షమీమ్, షఫీ, టీడీపీ నేతలు వెంకటేశ్వర్లు యాదవ్, ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ రాష్ట్ర కార్యవర్గంలో పేర్నాటికి చోటు



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయకుమార్ రెడ్డిని చింతారెడ్డిపాళెంలోని వారి నివాసం నందు నూతనంగా వై.యస్.ఆర్.సిపి రాష్ట్ర కార్యవర్గంలో జాయింట్ సెక్రటరీగా నియమితులైన మాజీ ఏఎంసీ చైర్మన్ పేర్నాటి కోటేశ్వరరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఆనం విజయకుమార్‌రెడ్డి, పేర్నాటి కోటేశ్వర రెడ్డిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ అనుబంధం సంఘాల అధ్యక్షులు, డివిజన్ ఇంచార్జిలు, నెల్లూరు రూరల్, నెల్లూరు నగర వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రపంచ జనాభా దినోత్సవంపై అవగాహన కార్యక్రమం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా వింజమూరులోని డాక్టర్ మా శిలామణి వైద్యశాల నందు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మా శిలామణి మాట్లాడుతూ ప్రపంచ జనాభా రోజు రోజుకు పెరుగుతున్నదని జనాభా పెరుగుదల వల్ల అనేక అనర్ధాలు తలెత్తుతాయని అన్నారు ప్రస్తుతం ప్రపంచ జనాభా 282 కోట్లుగా ఉందన్నారు అదేవిధంగా భారతదేశ జనాభా 143 కోట్లకు పైగా పెరిగిందని ప్రపంచ జనాభాలో భారతదేశం ప్రథమ స్థానాన్ని సాధించింది అన్నారు దక్షిణ భారతదేశం కంటే ఉత్తర భారతదేశంలోనే జనాభా అత్యధికంగా ఉందన్నారు జనాభా పెరుగుదలకు కారణాలు. కుటుంబ నియంత్రణపై ముఖ్యంగా వెనుకబడిన కుటుంబాలలో కుటుంబ నియంత్రణపై అవగాహన లేకపోవడం స్త్రీలలో ఎక్కువగా కుటుంబ నియంత్రణ మరియు శాస్త్ర చికిత్సలు తాత్కాలిక పద్ధతులు వాడుతున్నారన్నారు మగవారు వేసక్టమి ఆపరేషన్కు ముందుకు రాకపోవడం బాల్య వివాహాల వలన కొన్ని వర్గాలలో మగవారు ఇద్దరు ముగ్గురుని వివాహ వాడడం దేశం యొక్క సుస్థిరత పై జనాభా ప్రభావం ఎక్కువగా ఉండుట నిరుపేద పేదరికం ఇంకా 20 నుండి 40శాతం ఉన్న జనాభా నిరక్షరాస్యత కొన్ని దేశాలలో మనుషులే మూలధనం అనే భావన ఎంత ఎక్కువ మంది పిల్లలు ఉంటే అదే ఆస్తి అని భావించడం వలన ఈ జనాభా పెరుగుదల కారణాలుగా ఉన్నాయన్నారు.

**జనాభా తగ్గుదల కారణాలు :** ఎక్కువగా పని వేళలో 12 నుండి 14 గంటలు పనిచేసే యువత సాఫ్ట్వేర్ ఇంజనీరు స్త్రీలలో ఎక్కువగా పిల్లలు పుట్టకపోవడం జరుగుతుందన్నారు కొందరు పిల్లలను కనడానికి పాలు ఇవ్వడానికి తమ అందం చెదిరిపోతుందనేభావన పిల్లలకనేందుకు అడ్డు కట్టగా నిలుస్తుందన్నారు ఎక్కువగా వలన పిల్లలను కనడం అడాప్ట్ అవుతుందన్నారు ఎక్కువగా సంతాన సాఫల్య కేంద్రాలు ఎక్కువగా పెరగడం వలన ప్రకృతి వైఫల్యాలు భూకంపాలు సునామీ ఇతర సంఘటనలు వలన జనాభా తగ్గుతుందన్నారు. సమాజంలో అందరికీ విద్య నిరక్షరాస్యతపై అవగాహన కల్పించడం ఆరోగ్యంపై ప్రభుత్వాలు రాష్ట్ర జాతీయ గ్రామ ప్రాంతాలలో పట్టణాల వరకు అందరికీ సమపాళ్లలో ప్రోత్సాహాలు పరిశ్రమలు అందరికీ ఉచిత విద్య కల్పించడం సుస్థిరతను కల్పించడం చేయాలన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రశాంత్ హెప్సిబా శాలిని ప్రేమలీల సుజిత్ శాంతి దీనా తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ జనాభా దినోత్సవ కార్యక్రమం




**సైదాపురం, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్ డి.జనార్ధనన్ ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవం కార్యక్రమం, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ జనార్ధన్ మాట్లాడుతూ.. మన దేశ జనాభా 140 కోట్లు పెరిగిపోయింది. దీని కారణంగా వనరులు లభ్యత కొరత ఏర్పడింది. అంతేకాకుండా దేశ ప్రజల అవసరాల కొరకు అనేక రకాలైనటువంటి సహజ వనరులు విక్షణారహితంగా వినియోగించడం వలన భవిష్యత్తు తరాలకు కొరత ఏర్పడుతుందని. దీనివలన భవిష్యత్తులో ప్రజలకు కావలసినటువంటి ఆహారం, నివాసం, నీటి లభ్యత, వైద్య సదుపాయం, అనేక రకాలు ప్రజలు అవసరాలును తీర్చే వనరులు కొరత ఏర్పడుతుంది. కాబట్టి మనం జనాభాని నియంత్రించటలో సఫలీకృతమై భవిష్యత్ తరాలకు బతుకు భరోసా కల్పించి ఇది మన అందరి బాధ్యతగా తీసుకోవాలని జనార్ధన్ వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్. జె.పద్మ, ఏఎన్ఎం ఎంఎల్‌హెచ్‌పి ఆశా వర్కర్స్, వైద్య సిబ్బంది ఇదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన, వచ్చిన ఉపాధ్యాయులకు సన్మానం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు లోని పాతూరు ఆనందలహరి పాఠశాల నందు పనిచేసి బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయులు కె.వెంకటసుబ్బయ్యని, ఉపాధ్యాయుని జేజిశైలజని ఇటీవల ఈపాఠశాలకి బదిలీపై నూతనంగా విచ్చేసిన ప్రధానోపాధ్యాయులు టి.శ్రీనివాసరావుని, ఉపాధ్యాయులు ఎస్‌జి షఫీ అహ్మద్‌ని పాఠశాల ఉపాధ్యాయులు జూపల్లి వెంకటేశ్వర్లు, పి.కొండారెడ్డి, ఏ.చంద్రన్, విద్యార్థిని విద్యార్థులు ఘనంగా శాలువా పూలమాలలతో సన్మానించారు ఈ సందర్భంగా జె వెంకటేశ్వర్లు పి.కొండారెడ్డిలు మాట్లాడుతూ.. గతంలో మా పాఠశాలలో పనిచేసే ప్రస్తుతం బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సేవలు కొనియాడదగినవని తెలిపారు నిరంతరం విద్యార్థులకు విద్యాబోధనతోపాటు పరిసర విజ్ఞానాన్ని కూడా అందించడంలో ముందుండేవారు అన్నారు. అదేవిధంగా ప్రస్తుతం పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా వచ్చిన టి.శ్రీనివాసరావు అదేవిధంగా విద్యార్థుల భవిష్యత్తుపై ఆలోచించి కృషి చేయగలరని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏ చంద్రన్ విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు.

## ఆషాడ మాస సారె' సమర్పణ



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం మండలం జొన్నవాడ గ్రామంలో వెలసి ఉన్న ప్రసిద్ధి చెందిన శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానంలో తేది: 10.7.2025 నుండి తేది: 24.7.2025 వరకు ఆషాఢ మాసం శుక్రవారం సందర్భంగా శ్రీ కామాక్షితాయి అమ్మవారి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించుట జరిగింది. ముత్తైదువులు ఆషాడం సారె సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్ధప్రసాదాలు స్వీకరించారు. మహిళలు వారి శక్తి కొలది అమ్మవారికి పసుపు, పూలు, కుంకుమ, పండ్లు, గాజులు, స్వీట్, తమలపాకులు, వక్కలు, ఎండు కొబ్బరి, ఉప్పు, కందిపప్పు, బియ్యం, కూరగాయలు, నెయ్యి, తిలకం, దువ్వెన, అద్దం, పౌడర్ పలు రకాల వస్తువులు సమర్పించారు. అనంతరం భక్తులు అమ్మవారి ప్రసాదంగా సారెను స్వీకరించి ముత్తైదువులు ఒకరికొకరు మరియు వారి బంధువులకు ఇచ్చిపుచుకున్నారు. అనంతరం భక్తులు అధిక సంఖ్యలో అన్నప్రసాదం స్వీకరించారు. ఆషాఢమాసం సందర్భంగా ఆలయం నందు ప్రత్యేక పుష్పాలంకరణ నిర్వహించుట జరిగింది. సాయంత్రం సామూహిక కుంకుమార్చనలో మహిళలు పాల్గొన్నారు. అమ్మవారు ప్రత్యేక పల్లకి సేవలో ప్రాకారోత్సవంలో భక్తులకు దర్శనం ఇచ్చారు అని సహాయ కమీషనర్, కార్యనిర్వహణాధికారి అరవ భూమి వెంకట శ్రీనివాసులరెడ్డి తెలిపారు.

## నారాయణ స్కూల్‌లో క్యాబినెట్ ఎన్నికలు

▸ ఓటు హక్కును వినియోగించుకున్న విద్యార్థులు



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** నగరంలోని స్టోన్ హౌస్ పేట నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం క్యాబినెట్ ఎన్నికల నిర్వహించారు. విద్యార్థులు క్రమశిక్షణ పాటిస్తూ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఏజీఎం రవివర్మ, ఆర్ఐ ఆదిశేషయ్య పాల్గొని ఎన్నికల నియమావళి యొక్క ప్రాముఖ్యతను వివరించారు. నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి సూచనల మేరకు విద్యార్థులకు ఎన్నికల పట్ల అవగాహన కల్పిస్తున్నామన్నారు. స్కూల్ హెడ్ బాయ్ హెడ్ గర్ల్ లను విద్యార్థులు రాజ్యాంగబద్ధంగా ఎన్నుకున్నారనీ తెలిపారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందడమే కాకుండా సమాజం పట్ల అవగాహన కలిగి ఉంటారని చెప్పారు ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ ప్రసాద్, ఏవో ప్రభాకర్, సాఫ్ట్ స్కిల్ మోటివేటర్ కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రొట్టెల పండగ సేవకులకు ప్రభుత్వ అవార్డు



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరులో ప్రతిష్టాత్మకంగా ఐదు రోజుల నిర్వహించిన బారాషాహీద్ దర్గా రొట్టెల పండుగ ముగింపు సందర్భంగా బుధవారం రాత్రి దర్గాలోని ఏపీ టూరిజం గెస్ట్ హౌస్ ఆవరణమునందు విశిష్ట సేవలు అందించిన వారిని ప్రభుత్వం సత్కరించింది. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్ నందు కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (పియంపి అసోసియేషన్ ఆఫ్ ఇండియా) సభ్యులు ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు అందించడంతోపాటు, పరిసరాల పరిశుభ్రత, స్వర్ణాల చెరువులో భక్తులకు ఇబ్బందులు కలగకుండా రొట్టెలు మార్చుకునే సమయంలో సహాయ సహకారాలు అందించడంలో విశేష కృషి చేయడం, ఇతర విషయాల్లో ప్రభుత్వ అధికారులకు తోడ్పడిన పీ.హెచ్.పీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు శాఖవరపు వేణుగోపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోరంట్ల శేషయ్య, కోశాధికారి దేవరకొండ శ్రీనివాసులు, రూడ్స్ చారిటబుల్ సంస్థ చైర్మన్ షేక్ రసూల్ లకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ వి.సుజాత, అడిషనల్ డిఎంహెచ్ఓ డాక్టర్ ఖాదర్ వలీ మెమొంటో అందించి అభినందించారు. మెమెంటో స్వీకరించిన జిల్లా అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్ మాట్లాడుతూ ఐ.ఆర్.సి.ఎస్ మాజీ చైర్మన్ అన్నదాత వెంకట సుబ్రహ్మణ్యం సహకారంతో కార్యదర్శి మస్తానయ్య, ఏవో చంద్రశేఖర్, యంసి రాజేంద్రప్రసాద్ సహకారంతో ఈ మెమొంటో అందుకోవడం చాలా సంతోషదాయకమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఆర్సిఎస్ సిబ్బంది, యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్లు, పిఎంపి, ఆర్ఎంపి నాయకులు పాల్గొన్నారు.

### చివరి ఆయు కట్టు వరకు రైతులకు

# నీటిని అందించేందుకు ఎమ్మెల్యే కృషి హర్షణీయం



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి నియోజకవర్గం కావలి కాల్వకు వచ్చు నీరు తక్కువగా వస్తున్న కారణంగా ఎస్విపియం ద్వారా వచ్చు నీరు బాగా తగ్గిపోయింది బోగోలు,దగదర్తి జలదంకి, డిఎండి, సిఎండి, ఎస్విపియం2 లపై వేసిన రెండో పంటకు నీరు అందకపోవటంతో ఈ విషయాన్ని నీటి సంఘం అధ్యక్షులు కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే ఆదేశాల మేరకు కావలి కాలువకు నీటి సామర్థ్యతను ఎస్ వి పి యం కు యధావిధిగా 200 క్యూసెక్కులు నీరు ఇచ్చే విధంగా అధికారులతో మాట్లాడి నీటిని రైతులకు చివరి ఆయిల్ కట్టు వరకు అందేందుకు అధికారులతో మాట్లాడినట్లు నీటి సంఘ నాయకులు కండ్లగుంట మధుబాబు తెలిపారు. రైతులు విషయంలో వెంటనే స్పందించి అధికారులతో మాట్లాడటం రైతులకి అందించవలసిన నీటిని సకాలంలో అందించేందుకు చొరవ తీసుకున్న ఎమ్మెల్యేకి రైతులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే నీటి సంఘం అధ్యక్షులు కూడా తమ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సమస్యల ప్రాజెక్టు చైర్మన్ కావలి కాలువ 1 చైర్మన్ కండ్లగుంట మధుబాబునాయుడు ఎస్విపిఎం, 1ఎస్విపిఎండి అధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి, ఎన్నాబత్తిన రమణయ్య, కృష్ణారెడ్డి, హరిబాబు రైతు నాయకులు ఆదిరెడ్డి, కమ్మపాలెం రైతులు ఏఈ మాధవరావు, గిరిధర్ వెంకటేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కమ్యునికబుల్ వ్యాధులు రాకుండా ఏలాంటి జాగ్రత్తలను తిసుకోవాలి

### హెూమియోపతి వైద్యులు కరుణాకర్



**నెల్లురు సిటి, మేజర్‌న్యూస్ :** నెల్లురులో జరుగుతున్న రోట్టెల పండగ సందర్భముగా దర్గా ప్రాంతములో జరుగుతున్న ఉత్సవాల్లో బాగంగా ఆయుష్ డిపార్ట్ మెంట్ తరుపున 5రోజుల పాటు ఉచిత వైద్యశిబిరము అయుర్వేద, హెూమియోపతి, యునాని వారు నిర్వహించారని ఇనమడుగు ప్రభుత్వ హెూమియోవైద్యులు డా వి.కరుణాకర్ మేజర్‌న్యూస్‌కి తెలిపారు. ఈ వైద్యశిబిరాల్లో వేరు వేరు ప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు ఏమాత్రం అసౌకర్యం కలగకుండా వైద్యసేవలను ఉచితముగాఅందించడమె కాకుండా ఉచితంగా మందులను అందించారు. ఆరోగ్యపరిక్షలను నిర్వహిస్తు పరిసరాలను సుభ్రంగా ఉంచే విధంగా, కమ్యునికబుల్ వ్యాధులు రాకుండా ఏలాంటి జాగ్రత్తలను తిసుకోవాలోసుచించారు. ఈ వైద్యశిబిరంలో నెల్లురు జిల్లాలోని అనుభవజ్ఞులైన సినియర్ వైద్యులు, జునియర్ వైద్యులు ప్రతి రోజు రెండు దఫాలుగా అనగా ఉదయం 8నుండి రాత్రి 8వరకు ఓపికగా వైద్యసేవలు అందించారు. రోజుకు మూడు వైద్యవిధానలలో సుమారుగ 2000 మంది ఆరోగ్య సేవలు అందుకున్నారు ఈ వైద్యసేవలను అన్ని రకాల వ్యక్తులు అనగా సామాన్యప్రజలె కాదు, అక్కడ విధులు నిర్వహించె ఉద్యోగులు, విఐపిలు కూడ పొందారు. ఈ వైద్యసేవలను చూసి అందరు సంతోషాన్ని వ్యక్తం చేస్తు కోనియాడారు. ఈ వైద్యశిబిరాన్ని విజయవంతంగా నిర్వహించేలా సీనియర్ వైద్యులు డా గంగాధర్ పర్యవేక్షించారని డా కరుణాకర్ తెలిపారు. ఇంకా ఈ వైద్యశిబిరములో సీనియర్ కాంపౌండర్స్, ఎంఎన్ఓలు అటెండర్స్ పాల్గోని వారి విశేష సేవలను అందించారు ఈ విదంగా పవిత్రమైన ప్రదేశంలో సేవ చెసెదానిని అదృష్టవగా భావించారు. ఇదేవిధంగా ముందుముందు కూడా వైద్యసేవలను కోనసాగించెలా చర్యలు తీసుకునెవిదముగా చైతన్యము కలిగించారని ఈ సందర్భంగా అన్నివిదాలుగ సహాయాన్నందించిన అందరికి కృతగ్నతలు తెలిపారని డా కరుణాకర్ వివరించారు. తనకి ఈ అవకాశాన్ని కల్పించినందుకు డిపార్ట్ మెంట్ వారికి కృతగ్నతలు తెలుపుతు సీనియర్ వైద్యులతో కలిసి పని చేయటం, భక్తులకు సేవలనందించడం ఆనందంగా ఉన్నదని తెలిపారు.



## ఏపీఎస్ఆర్టీసీ జోనల్ చైర్మన్ జన్మదిన శుభాకాంక్షలు

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** ఏపీఎస్ఆర్టీసీ నెల్లూరు జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి జన్మదిన సందర్భంగా నెల్లూరు రూరల్ మండలంలోని సౌత్ మోపూర్ గ్రామానికి చెందిన ఏపీఎస్ఆర్టీసీ బిఎంఎస్ నెల్లూరు-1 డిపో సెక్రటరీ ఎంపులూరు శివాజీ గౌడ్, బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు రాపూరు ప్రసాద్ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నెల్లూరు రూరల్ మండల బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం వల్ల ఆరోగ్యానికి మంచిది




**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ప్రకృతి వ్యవసాయం చేయడం వల్ల మానవుని ఆరోగ్యానికి ఆరోగ్యం కలుగుతుందని ఆ విధంగా రైతులు ప్రకృతి వ్యవసాయం చేయాలని జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు మేనేజర్ రాజ్ కుమార్ అన్నారు. ఈ విషయం పైన శుక్రవారం మాట్లాడారు. మండలంలోని జంగాలకండ్రిగ గ్రామంలోని ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రంను ఆయన సందర్శించారు. వనరుల కేంద్రంలో అన్నీ రకాల కాషాయాలు, కావలసిన పరికరాలను పరిశీలించి అవసరమైన సూచనలు సలహాలు ఇచ్చారు. సమీపంలోని గ్రామాల్లో ఆసక్తి ఉన్న రెట్కతులు కావలసిన కాషాయాల కొనుగోలుకు సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు. ప్రకృతి వ్యవసాయంలో వేసిన వివిధ రకాల మోడల్ లను చూడడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిపిఎం మునిరత్నం, ఏవో జోత్స్న రాణి, రెట్కతులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టర్ జీవీబీ మురళీకృష్ణకు జే కే ఆర్ అస్ట్రో రీసెర్చ్ ఫౌండేషన్ ఆత్మీయ సన్మానం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** జ్యోతిష రంగంలో నిష్ణాతులు అత్యంత పేరు ప్రఖ్యాతలు కలిగి ఉన్న జ్యోతిష శిరోమణి డాక్టర్ జీవీబీ మురళీకృష్ణకు ఆత్మీయ సన్మానం జరిగింది. జెకెఆర్ ఆస్ట్రో రీసెర్చ్ ఫౌండేషన్ (హైదరాబాద్ వ్యవస్థాపకులు) ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన శుక్రవారం తెలిపారు. వ్యవస్థాపకులు ఎన్‌విఆర్‌ఎ రాజు చేతులు మీదుగా సన్మానం పొందారు. ఈ విషయాన్ని జ్యోతిష శిరోమణి మేజర్‌న్యూస్‌కు ఫోన్ ద్వారా చెప్పారు. సికింద్రాబాద్ కళాసాగరంలో జరిగిన పరమ పూజ్య గురూజీ ఎన్‌వి రాఘవాచారి గురుపూజోత్సవం జరిగింది. కార్యక్రమంలో విశ్రాంత అటవీశాఖ అధికారి ప్రఖ్యాత జ్యోతిష్యులు శ్రీరామ్ ప్రసాద్, ప్రముఖులు, జ్యోతిష విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలంలోని సౌత్ మోపూర్ మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గురువారం నాడు మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సౌత్ మోపూర్ కెనరా బ్యాంక్ మేనేజర్ శివకుమార్ పాల్గొనడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు ఎలా ఉండాలి ఏవిధంగా తన బిడ్డలను తీర్చిదిద్దుకోవాలో తెలియజేశారు బిడ్డలను మొదటి నుండి సక్రమమైన పద్ధతిలో నడిచే విధంగా తల్లిదండ్రులు సరైన సూచనలు అందజేయాలని తెలిపారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగదీష్ మాట్లాడుతూ.. తమ పాఠశాలలో విద్యార్థులకు అన్ని వసతులు కల్పిస్తూ చదువుపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించి వారికి విద్యలో ఉత్తమ ఫలితాలు వచ్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నరసరాజు బుచ్చయ్య, పద్మావతి, రమణమ్మ, కెనరా బ్యాంక్ సిబ్బంది మస్తానయ్య, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# రొట్టెల పండుగ విజయవంతం.. నిరంతర విద్యుత్ సేవలు బేష్

- టౌన్ డివిజన్ ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బందికి సన్మాన సత్కారాలు, షీల్డు బహుకరణ
- రొట్టెల పండుగ విజయోత్సవ కార్యక్రమంలో.. బారాషాహీద్ దర్గా కమిటీ సభ్యులు హర్షం





**నెల్లూరు/వేదాయపాళెం, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని బారాషాహీద్ దర్గా వద్ద మతసామరస్యానికి ప్రతీకగా ఈనెల 6 నుంచి 10వరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన రొట్టెల పండుగ విజయవంతం కావడం.. కులమతాలకు అతీతంగా అన్నివర్గాలకు చెందిన అశేష భక్తుల విశ్వాసంతో ప్రాముఖ్యతను సంతరించుకోవడం అల్లాహ్ సంకల్పమేనని, సుదూర ప్రాంతాల నుంచి భారీగా తరలివచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ముందస్తు జాగ్రత్తలతో అప్రమత్తమైన విద్యుత్ ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది అందించిన నిరంతర కరెంట్ సరఫరాతో కూడిన సేవలు బేషుగ్గా ఉన్నాయని బారాషాహీద్ దర్గా కమిటీ సభ్యులు సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈమేరకు దర్గా ఆవరణలో ఏర్పాటు చేసిన రొట్టెల పండుగ విజయోత్సవ కార్యక్రమంలో నెల్లూరు విద్యుత్ ఆపరేషన్ డివిజన్ పరిధిలోని ఎగ్జిక్యూటివ్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీరు స్థాయి అధికారులతోపాటు భాధ్యతాయుతమైన పనితీరుతో అంకితభావ విధులు నిర్వర్తించిన సిబ్బందికి శాలువాలు కపి సన్మాన సత్కారాలతో గౌరవించి, షీల్డు బహుకరించిన బారాషాహీద్ దర్గా కమిటీ సభ్యులు తమ సంతోషాన్ని పంచుకున్నారు. ఈసందర్భంగా బారాషాహీద్ దర్గా కమిటీ సభ్యులు మాట్లాడుతూ నెల్లూరు నగరంలోని బారాషాహీద్ దర్గాలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన రాష్ట్ర పండుగ.. రొట్టెల పండుగలో పాల్గొనేందుకు భారీగా తరలివచ్చిన లక్షలాది మంది భక్తుల సౌకర్యార్థం నిరంతర విద్యుత్ సరఫరాను అందించడంలో శక్తివంచనలేకుండా కృషి చేసిన ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది సఫలీకృతులయ్యారని ప్రశంసించారు. రాష్ట్రస్థాయి కీర్తి, ప్రతిష్ట, ప్రాధాన్యతలతో ప్రత్యేక గుర్తింపును సొంతం చేసుకున్న నెల్లూరు రొట్టెల పండుగ సందర్భంగా అధ్యాత్మికత, మానసిక ప్రశాంతతకు నిలయమైన బారాషాహీద్ దర్గాను సందర్శించడం సంతోషంగా ఉందంటూ భక్తులు సంతృప్తిని వ్యక్తం చెయడం సంతోషంగా ఉందన్నారు. పాలకులు, అధికారులు, ప్రజలు, విద్యుత్ ఉద్యోగులంతా అనారోగ్య రుగ్మతలకు గురికాకుండా రక్షింపబడాలనే ఆకాంక్షతో అల్లాహ్ ను ప్రార్థించడం జరిగిందన్నారు. కరుణా స్వరూపుడైన అల్లాహ్ కరుణా కటాక్షాలతో గడిచిన కాలంలో అనేక రకాలుగా బాధించిన చేదు అనుభవాలు శాశ్వితంగా దూరంగా కావాలని, ప్రతిఒక్కరూ సుఖసంతోషాలతో దినదినాభివృద్ధి పథంలో పయనించాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యుత్ అధికారులు మాట్లాడుతూ ఏపీఎస్పీడిసిఎల్ నెల్లూరు జిల్లా సూపరిండెంటింగ్ ఇంజనీరు వేలూరి విజయన్ మార్గదర్శకాలను శిరోధార్యంగా భావిస్తూ టౌన్ విద్యుత్ ఆపరేషన్ డివిజన్లోని ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది కలిసి కట్టుగా టీమ్ వర్క్ చెయడం వల్లనే నిరంతర కరెంట్ సరఫరాతో సఫ్ఫలితాలను సాధించగలిగామన్నారు. జరిగిందన్నారు.

ఐదు రోజులపాటు నిరవధికంగా కొనసాగిన రట్టెల పండుగ సందర్భంగా దర్గాలో చక్కటి పనితీరుతో విధులు నిర్వర్తిం చిన ప్రతి ఇంజనీరింగ్ అధికారి, సిబ్బందికి పేరు పేరునా శుభాభినందనలు తెలిపారు. అనంతరం నెల్లూరు విద్యుత్ రెవెన్యూ డివిజన్ ఇంజనీరు చేతుల మీదుగా సూర్యఘర్ పథకం నోడల్ ఆఫీసర్ శేషాద్రి బాలచంద్ర, నెల్లూరు టౌన్ విద్యుత్ ఆపరేషన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు మన్నేపల్లి శ్రీధర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు అశోక్, అసిస్టెంట్ ఇంజనీరు ఇండ్ల లక్ష్మీనారాయణ, సిబ్బందిని శాలువాలతో సత్కరించిన బారాషాహీద్ దర్గా కమిటీ సభ్యులు గౌరవాభిమానాలను చాటుకున్నారు.

# సిరిగోల్డ్ బాధితులను ఆదుకోండి : బీజేపీ నేత మిడతల రమేష్



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** సిఐడి వారి స్వాధీనంలో ఉన్న సిరి గోల్డ్ భూములను వేలం వేసి బాధితులను ఆదుకోవాలి. సిరి గోల్డ్ ఆగ్రో ఫార్మ్స్ ప్రైవేట్ లిమిటెడ్ బోర్డు తిప్పేయడంతో పెట్టుబడులు పెట్టిన బాధితులు 10 సంవత్సరాలకు పైగా తమకు న్యాయం చేయాలని ప్రభుత్వాల చుట్టూ తిరుగుతున్నారు. నెల్లూరు జిల్లాలో పలుచోట్ల 8 పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు కాగా రాష్ట్ర ప్రభుత్వం ఈ కేసు బదిలీ చేసింది. సిరి గోల్డ్ లో ప్రజల దగ్గర బాండ్లు కొనుగోలు చేయించిన ఏజెంట్లు గ్రామాలు వదిలి బ్రతుకుతున్నారు. కొంతమంది ఉన్నతంగా జీవించిన వాళ్లు ఆస్తులు అమ్మేసి ఆలయాల వద్ద యాచకులుగా బతుకుతున్నారు. కొంతమంది ఏజెంట్లు తమకున్న చిన్నపాటి ఆస్తులను విక్రయించి బాండ్లు కొనుగోలు చేసిన వారికి కొంత మొత్తంలో చెల్లింపులు చేసి తమ బ్రతుకులు ఈడుస్తున్నారు. ఇప్పటివరకు అప్పుల బాధతో పరువు కోసం 15 మంది మృత్యువాత పడ్డారు. కోర్టులో సిరి గోల్డ్ కు చెందిన రెండు కోట్లకు పైగా నగదు డిపాజిట్ చేయబడి ఉంది..నెల్లూరు జిల్లాలో ఏఎస్ పేట మండలంలో 200 ఎకరాలు సిఐడి ఆధీనంలో ఉంది. నెల్లూరు ప్రకాశం జిల్లాలో ఉన్న సిరి గోల్డ్ భూములలో వృక్ష సంపదకు రక్షణ లేకపోవడంతో చట్ట వ్యతిరేకంగా స్మగ్లింగ్ ద్వారా తరలిపోయింది. జిల్లాలో ఉన్న ఆ భూములను వేలం వేసి వచ్చిన నగదు వితరణ ద్వారా తక్షణమే ఉపశమనం కలిగేలా చర్యలు తీసుకోవాలని సిఐడి డి.ఎస్.పి సీఐ లకు బిజెపి నేత మిడతల రమేష్ విజ్ఞప్తి చేశారు.

# బాలసదనం అకస్మాత్తుగా తనిఖీ



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ బి. పద్మావతి నెల్లూరులో ఉన్నటువంటి బాలసదనంను అకస్మాత్తుగా తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బాలసదంలో ఉన్నటువంటి పిల్లలతో మాట్లాడడం జరిగింది, పిల్లల సంరక్షణ గురించి వారి రోజువారి ఏర్పాటు చేసిన మెనూ చాట్ ను గురించి, చదువుకునే విధానం గురించి పిల్లల నుండి తెలుసుకోవడం జరిగింది, ప్రత్యేకంగా బాలసదంలో ఉన్నటువంటి బి.చెంచమ్మ అనే అమ్మాయిని సెల్ ఫోన్ దొంగతనం చేసిందని పక్కింటి వారు కాల్చారు, పద్మావతి ఆ పాపను పరామర్శించి మెడికల్ రిపోర్ట్స్ అన్ని తనిఖీ చేసి మంచి బలమైన ఆహారాన్ని అందించమని బాలసదంలో ఉన్న సూపరిండెంట్‌ని, సిబ్బందికి తెలియజేవారు. బాలసదంలో ఉన్నటువంటి ఫిర్యాదు పెట్టెలను, బాలసదల్లో ఉన్నటువంటి రికార్డ్స్ అన్నిటిని తనిఖీ చేయడం జరిగింది, బాలసదనలో కెపాసిటీ 50 మందికి ఉంది కాబట్టి ఆడపిల్లల్ని ఆదరణ లేని పిల్లలని, నిర్లక్ష్యానికి గురి అయిన పిల్లలను ఈ హోమ్‌లో చేర్చుకోమని సూపరిండెంట్‌కి తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో జిసిడిఓ మమత, ఐసిపిఎస్ సిబ్బంది, బాల సదన్ సిబ్బంది పాల్గొన్నారు.

# థర్మల్ కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రంగ విద్యుత్ సంస్థ దామోదరం సంజీవయ్య ఏపీ జన్కో థర్మల్ విద్యుత్ కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం దేవరదిబ్బ గ్రామ నందు ఉచిత వైద్య శిబిరాన్ని అధికారులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులకు ఉచిత వైద్య ఆరోగ్య పరీక్షలు జరిగినాయి. వైద్య నిపుణులు డాక్టర్ మోహన్ సాయి రూప, డాక్టర్ రవి కిరణ్ రోగులకు వైద్య పరీక్షలు చేశారు. ప్రాజెక్టు చీఫ్ ఇంజనీరు జగన్నాథం చేతుల మీదగా రోగులకు మందులు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం సిఈ మాట్లాడారు. ఉచిత వైద్య సేవలు గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. గ్రామాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని చీఫ్ ఇంజనీర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు హెచ్ఆర్ భాస్కర్ రావు, ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

# పూడిక తీతకు నోచుకోని కాలవలు



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నగరపాలక సంస్థ పరిధిలోని పలు ప్రాంతాలలో సైడ్ కాలవలు దుర్భరంగా ఉన్నాయి. కొన్నిచోట్ల పూడిక తీత పనులు చేపట్టిన శానిటరీ అధికారులు చాలాచోట్ల పూడికలు తీయకుండా అలాగే వదిలేసి ఉన్నారు. దీంతో మురుగునీరు పారుదలకు నోచుకోక ఆ ప్రాంతంలో దోమల జోరు అధికమై ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా మురికివాడాలపై అధికారులు దృష్టి పెట్టకపోవడంతో పారిశుద్ధ్యం లోపించింది. చీకటి పడితే దోమల జోరు ఎక్కువై ప్రజలు అల్లాడిపోతున్నారు. అదేవిధంగా నగరంలో దోమలు విపరీతంగా ఉన్నాయి. వాటి నివారణ చర్యలు అధికారులు చేపట్టకపోవడం విశేషం. చాలాచోట్ల కాలవల్లో పూడికతీత పనులు పూర్తి చేయలేదు. పారిశుద్ధ్య పనులు కేవలం ప్రధాన రహదారులకే పరిమితమైనయని పలువురు అంటున్నారు. నగరంలోని 54 డివిజన్లో ఉన్న కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికే పూడికతీత పనులు ప్రారంభం కాలేదు. వీటివల్ల కాలువల్లో ప్లాస్టిక్ కవర్స్, వ్యర్థాలు చేరిపోయి మురికి నీరు పారుదలకు నోచుకోక దోమలు జోరు ఎక్కువగా ఉంది. ఇకనైనా శానిటరీ అధికారులు నగరంలోని ఆయా డివిజన్లో పూడికతీత పనులు చేపట్టి దోమల నివారణ చర్యలు చేపట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది.

# డ్రీమ్ డ్రీల్ సభ్యురాలికి ద్విచక్ర వాహనం బహుమతి



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** డ్రీమ్ డ్రీల్ కంపెనీలో సభ్యురాలుగా ఉన్న లక్ష్మీ ప్రసన్నకు లాటరీలో ద్విచక్ర వాహనం బహుమతిగా రావడంతో ఈ వాహనాన్ని కంపెనీ బోర్డు సలహా కమిటీ సభ్యులు ప్రమోద్ శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన వ్యాపార పరిచయం కార్యక్రమంలో బహుమతి పంపిణీ చేశారు. మహమ్మద్ సొహిల్ ఆదేశాలు మేరకు బోర్డు సభ్యులు ప్రమోద్, డైరెక్టర్ లక్ష్మీనారాయణ, లక్ష్మి, శ్రీ లక్ష్మి, షరీఫ్, డ్రీమ్ డీల్ కస్టమర్స్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో లక్కీ డ్రాలో బైక్ గెలుపొందినటువంటి శ్రీ లక్ష్మి ప్రసన్న గ్రూప్ టీం అభినందించారు. ఈ సందర్భంగా బోర్డు కమిటీ సభ్యులు మాట్లాడారు. డ్రీమ్ డ్రీల్ గ్రూప్ టీం చక్కగా పనిచేయాలని సూచించారు.

# సీజనల్ వ్యాధులపై అవగాహన అవసరం : డీఎం అండ్ హెచ్ఓ

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** సీజనల్ వ్యాధులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి వి.సుజాత తెలిపార. శుక్రవారం ఫ్రైడే డ్రైడే సందర్భంగా జెవిఆర్ కాలనీ పట్టణ ఆరోగ్య కేంద్రం పరిధిలోని లేక్ వ్యూ కాలనీ ఆరవ వీధి ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి వి.సుజాత మాట్లాడుతూ.. కీటక జనిత వ్యాధులు, సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఫ్రై డే డ్రై డే అవశ్యకత, వెక్టార్ కంట్రోల్ హైజీన్ ఆప్లో కొత్త ఇష్యూ ప్రతివారంలో సోమ, మంగళ వారాలలో రైజ్ చేయాలని సూచించారు. వర్షాలు పడినపుడు నీటి నిల్వలు ఎక్కువగా వృద్ధి పొందుట తద్వారా దోమల వృద్ధి చెందుతూ జ్వరాలు పెరిగే అవకాశం ఉన్నందున లార్వా సర్వే ఖచ్చితంగా నాణ్యతతో చేయాలని తెలియజేశారు. అనంతరము జిల్లా మలేరియా అధికారిణి ఇ.హుసేనమ్మ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో తీసే రక్తపూత నమూనాలను ల్యాబ్‌కు సకాలంలో ఇవ్వాలని తెలియజేశారు. మలేరియా మా సోత్సవంలో భాగంగా మలేరియా వ్యాధి గురించి నివారణ మార్గాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. జెవిఆర్ కాలనీ పరిధిలో



ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ర్యాలీ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సహాయ మలేరియా అధికారి వి నాగార్జున రావు సిఓ కే వెంకటేశ్వర్లు హెల్త్ సూపర్వైజర్ కె.రమణి, ఏఎన్ఎం మంగమ్మ, ఆశలు అనూష వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలి : సామాజికవేత్త మాలకొండ రెడ్డి



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** సమాజంలో బాల కార్మికులు పెరుగుతున్నారని దీని కొరకు పౌర సంస్థలు నిరంతరం కృషి చేసి బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించి బాలల భవిష్యత్తు బంగారు భవిష్యత్తు అని లోక్ అదాలత్ సభ్యులు ఎం మాల కొండారెడ్డి పేర్కొన్నారు బడి బయట పిల్లలను పాఠశాలలో చేర్పించాలని కోరారు. తల్లిదండ్రుల అవగాహన లోపం వల్ల వీధిలో తిరుగుతున్న బాల బాలికలను పాఠశాలలో చేర్పించి విద్యాహక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని కోరారు. బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి లెక్క లేనన్ని చట్టాలు అమల్లో ఉన్నప్పటికీ బాల కార్మిక వ్యవస్థ పెరుగుతూనే ఉంది ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు పౌర సంస్థలు కలిసికట్టుగా కృషి చేసి బాలల హక్కులను పరిరక్షించి బాలబాలికలను పాఠశాలకు పంపాలని కోరినారు సమాజంలో బాల బాలికలను హొటల్లో గాని ఫ్యాక్టరీలో గాని షాపుల్లో గాని పనిచేయించుకోవడం నేరమన్నారు. విద్యాహక్కు చట్టంపై ప్రజలకు అవగాహన పెంపొందించి బాల బాలికలను ఉన్నత విద్యను అభ్యసించడానికి ప్రోత్సహించాల్సిన బాధ్యత సమాజంపై ఉందన్నారు. దీని కొరకు మేధావులు ఉద్యోగులు తల్లిదండ్రులు నిరంతరం కృషి చేయాలి అన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం : ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఎం.శ్రీధర్

**నెల్లూరు/వేదాయపాలెం, మేజర్‌న్యూస్ :** ఏపీ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ... నెల్లూరు టౌన్. డివిజన్ అధీనంలో ఉన్న 33/11 కె.వి. శెట్టిగుంట రోడ్డు సబ్ స్టేషన్ నందు మరమ్మత్తు పనులు జరుగుతున్నందున మూడవ మైల్, ప్రశాంతి నగర్, వెంగలరెడ్డినగర్, రాజీవ్ గాంధీ కాలనీ, ఇండస్ట్రీస్ ఏరియా, డిఎస్ నగర్ పరిసర ప్రాంతాలలో శనివారం ఉదయం 7:30 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు మన్నేపల్లి శ్రీధర్ శుక్రవారం. ఒక ప్రకటనలో తెలిపారు.

▶▶ఇదే క్రమంలో 33/11 కె.వి. ఎన్టీఆర్ నగర్ సబ్ స్టేషన్ నందు మరమ్మత్తుల కారణంగా ఎన్టీఆర్ నగర్, సరస్వతి నగర్, పుట్టవీధి, పద్మావతి నగర్, ఆదిత్య నగర్, బాలాజీ నగర్ పరిసర ప్రాంతాలలో శనివారం ఉదయం 7:30 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందన్నారు.

▶▶33/11 కె.వి. కోటమిట్ట సబ్ స్టేషన్ నందు మరమ్మత్తులు.. 11 కె.వి. జెండా వీధి.. 11 కె.వి. కామటి వీధి ఫీడర్ల కింద చెట్లకొమ్మల తొలగింపు పనులు జరుగుతున్నందున జెండా వీధి, కోట మిట్ట, కామటి వీధి పరిసర ప్రాంతాలలో శనివారం ఉదయం 7:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందన్నారు.

▶▶33/11 కె.వి. రంగనాథం సబ్ స్టేషన్ నందు మరమ్మత్తుల కారణంగా ఇసుక డొంక, రంగనాయకులపేట, కపాడిపాలెం,సంతపేట, రైల్వే స్టేషన్ రోడ్డు పరిసర ప్రాంతాలలో శనివారం ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని..

▶▶33/11 కె.వి. పడారు పల్లి సబ్ స్టేషన్ లోని 33 కె.వి. బి.వి.నగర్ ఫీడర్ మరమ్మత్తుల కారణంగా, 11 కె.వి. ఆర్టీఓ ఆఫీస్, సప్తగిరి, సుందరయ్య, పడారు పల్లి ఫీడర్ల ల లోని సుందరయ్య కాలనీ, పడారు పల్లి, సప్తగిరి కాలనీ, ఆర్టీఓ ఆఫీస్, మినీ బైపాస్ రోడ్డు పరిసర ప్రాంతాలలో శనివారం ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందన్నారు.

▶▶33/11 కె.వి. ఇరుకాలమ్మ సబ్ స్టేషన్ నందు మరమ్మత్తుల కారణంగా రాజా గారి వీధి, శాంతినగర్, పల్లి మిట్ట, బట్వాడి పాలెం, శివగిరి కాలనీ పరిసర ప్రాంతాలలో శనివారం ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందన్నారు.

▶▶33/11 కె.వి. రాజేంద్ర నగర్ సబ్ స్టేషన్ నందు మరమ్మత్తుల కారణంగా మనుమసిద్ధి నగర్, పుట్ట ఎస్టేట్,గుప్తా పార్క్, ఈద్గామిట్ట, పొర్లు కట్ట, ములుముడి బస్టాండ్ పరిసర ప్రాంతాలలోశనివారం ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందన్నారు. సహృదయులైన వినియోగదారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని, అత్యవసర విభాగం వారు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.

## కోకావారి పాలెంలో సుపరిపాలన తొలిఅడుగు

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు పంచాయతీ పరిధిలోని కోకా వారి పాలెం గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ ల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఇంటింటికి తిరిగి తెలుగుదేశం పరిపాలన సంవత్సర కాలం పూర్తి అయిన సందర్భంగా సుపరిపాలన తొలి అడుగు కరపత్రాలను పంపిణీ చేశారు ఇంటింటికి తిరిగి సంవత్సరం రోజుల్లో తెలుగుదేశం ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల వివరాలు ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తప్పక నెరవేరుస్తుందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్



జూపల్లి రాజారావు చేబ్రోలు వసంతరావు మహేష్ యాదవ్ ఎం ఎస్ నాయుడు జి వెంగయ్య షేక్ షరీఫ్ షేక్ మహబూబ్ బాషా భోజనపు ఆనంద్ పి అంకయ్య శ్రీనివాసులు టీవెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## సుపరిపాలనలో తొలిఅడుగు ఎమ్మెల్యే కురుగొండ్ల



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండలంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలం అయిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు శుక్రవారం వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం మధ్యాహ్నం 3:00 గంటలకు అనంతమడుగు పంచాయితీ లింగసముద్రం గ్రామపంచాయతీలో గడపగడపకు 'సుపరిపాలనలో తొలి అడుగు' కరపత్రాలు ఆవిష్కరించి కరపత్రాలను పంపిణీ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గడపగడపకు తిరిగి ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సుభద్ర, ఎంపీడీవో రవీంద్రబాబు, ఏపీవో సురేంద్రబాబు, మండల కూటమి నాయకులు సుబ్రహ్మణ్యం నాయుడు, దిలీప్ నాయుడు, కారణం శ్రీనివాసులు నాయుడు, గిద్దలూరు శ్రీనివాసులు నాయుడు టిడిపి యూత్ నాయకులు ఇదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ ఉందని ప్రాంతాలు..

**నెల్లూరు/వేదాయపాలెం, మేజర్‌న్యూస్ :** 33/11 కె.వి. డైకస్ రోడ్డు సబ్ స్టేషన్‌లోని 11 కె.వి. కలెక్టరేట్ ఫీడర్ నందు చెట్లకోమ్మల తొలగింపు కారణంగా ఆచారి వీధి, మధ్య పతి వారి వీధి, ముంగమూరివారి వీధి, పోస్ట్ ఆఫీస్ లైన్ పరిసర ప్రాంతాలలో శనివారం ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని టౌన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు మన్నేపల్లి శ్రీధర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని, అత్యవసర విభాగం వారు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన సూచించారు.

## ప్రణాళిక బద్ధంగా అధికారులు పనిచేయాలి : ఎంపీడీఓ

**నెల్లూరు/వేదాయపాలెం, మేజర్‌న్యూస్ :** ప్రణాళిక బద్ధంగా అధికారులు పనిచేయాలని ఎంపీడీవో నాగమణి సూచించారు. శుక్రవారం మండల ఎంపీపీ గండవరం సుగుణ అధ్యక్షతన మండల ప్రజా పరిషత్ సమావేశం మందిరం నందు మండల సర్వసభ్య సమావేశం జరిగింది. జడ్పిటిసి వెంకటసుబ్బయ్య, అన్ని ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. అజెండా ప్రకారం అన్ని శాఖల పనితీరుపై ఎంపీపీ సమీక్ష సమావేశం జరిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అర్హులకు చేరే విధంగా చూడాల్సిన బాధ్యత గ్రామపంచాయతీ అధికారులపై ఉందన్నారు. కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాగులవరం పీఏసీఎస్ చైర్మన్‌గా చిలకపాటి



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మేజర్ పంచాయతీకి చెందిన మాజీ ఎంపీటీసీ చిలకపాటి వెంకటేశ్వర్లు (ముంతాల వెంకయ్య) నాగులవరం పిఎసిఎస్ చైర్మన్‌గా పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కావలి ఎమ్మెల్యేను వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా చిలకపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే వారు తనకు అప్పగించిన బాధ్యతలను అన్నివిధాల సహాయ సహకారాలు అందిస్తావని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

## ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్న పంచాయతీ సిబ్బంది



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మేజర్ పంచాయతీలోని లైబ్రరీ వద్ద ఉన్న ముళ్లపోదలను, పాల సొసైటీ వెనుక గల స్థలంలో ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలు రోడ్లపైకి రావడంతో వాటిని తొలగించడం జరిగింది అదే విధంగా కుమ్మరి గేట్ ఎదురుగా రోడ్డుపై అడ్డంగా ఉన్న మట్టి దిబ్బల వలన రోడ్డుపై ప్రయాణించే వాహనదారులు మరియు స్కూల్ బస్సులకు అసౌకర్యంగా ఉండి ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నందున పంచాయతీ జెసిబి మరియు సిబ్బంది సహకారంతో శుక్రవారం మట్టి దిబ్బలు ముళ్ళ పొదలను తొలగించుట జరిగింది.

# అభివృద్ధి ప్రధాత రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి

- నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమాలకు పెద్దపీట
- టీడీపీ బలోపేతానికి కలిసికట్టుగా కృషి చేద్దాం..
- 25వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు ఆదిశేషుయాదవ్



**నెల్లూరు/వేదాయపాళెం, మేజర్‌న్యూస్ :** అభివృద్ధి, సంక్షేమాల తోపాటు ప్రజాసమస్యల పరిస్కారమే ప్రధాన అజెండాగా విజయపథంలో ముందుకు సాగుతున్న కూటమి ప్రభుత్వం అందిస్తున్న ప్రజారంజక పాలనతోనే రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి పురోగభివృద్ధి పథంలో దూసుకుపోతుందనిప్రముఖ విద్యావేత్త, 25వ డివిజన్ టిడిపి అధ్యక్షుడు బోనబోయిన ఆదిశేషుయాదవ్ పేర్కొన్నారు. సుపరిపాలనపై తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా శుక్ర వారం తొలుత రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి 25వ డివిజన్లో పర్యటించిన ఆయన గృహ సందర్శన ద్వారా ప్రజలను కలుసుకొని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి. సంక్షేమాలను గురించి కరపత్రాలు పంపిణీ చేస్తూ వివరివంచడం తోపాటు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా 25వ డివిజన్ టిడిపి అద్యక్షుడు బోనబోయిన ఆదిశేషుయాదవ్ మాట్లాడుతూ.. అభివృద్ధిప్రధాత, హ్యాట్రిక్ రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్రెడ్డి కృషితో నియోజకవర్గంలో అభివృద్ధి. సంక్షేమాలకు పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. చక్కటి పరిపాలన దక్షత కలిగిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తనకున్న రాజకీయ అనుభవంతో రాష్ట్రాన్ని అన్నిరంగాల్లోనూ అభివృద్ధివైపు నడిపిస్తున్నారని, ముఖ్యమంత్రి ప్రోత్సాహంతో ముందడుగువేసిన నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్రెడ్డి అభివృద్ధి కార్యక్రమాల ద్వారా రూరల్ నియోజకవర్గం రూపు రేఖలే మార్చేస్తున్నారని కొనియాడారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఏడాది సుపరిపాలనలో 90శాతం నెరవెర్చిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని ప్రజలు సగర్వంగా చెప్పుకుంటున్నారని తెలిపారు. మును పెన్నడూ లేని విధంగా కూటమి ప్రభుత్వ హయాంతో రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్రెడ్డి చేపడుతున్న అనేక రకాల అభివృద్ధి కార్యక్రమాల ద్వారా రాష్ట్రం మొత్తం రూరల్ నియోజకవర్గం వైపు చూస్తుందన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో అభివృద్ధి. సంక్షేమాలు పరుగులు తీస్తున్నాయంటే అది కూటమి ప్రభుత్వ హయాంలో డైనమిక్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్రెడ్డి కృషి ఫలితమేనన్నారు. మహిళల కోసం దీపం పథకం తోపాటు తల్లికి వందనం. అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వం ఆగస్టు15 నుంచి మహిళలకు ఉచిత బస్సుప్రయాణం పథకాన్ని అమల్లోకి తీసుకురానుండటం శుభపరిణామమ న్నారు. విద్య, వైద్యం, ఉద్యోగ, ఉపాధి అవకాశాలతో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి సర్కార్ మాత్రమేనన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఆకాంక్షకు అనుగుణంగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డి ఆయన సోదరుడు టిడిపి రాష్ట్రనాయకుడు కోటంరెడ్డి గిరిధర్రెడ్డిల ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రజల ఆశా దీపమైన తెలుగుదేశం పార్టీ బలోపేతానికి 25వ డివిజన్లో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కలిసికట్టుగా కృషి చేద్దామంటూ పిలుపునిచ్చారు.

# అధికార పార్టీ ప్రసన్నపై ప్రేరేపిత హత్యాయత్నం

## వైసీపీ విద్యార్థి విభాగం అధ్యక్షుడు అశ్రిత్ రెడ్డి ఆరోపణ




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** మాజీ మంత్రి రెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ఇంటిపై దాడి అనడం కంటే అధికార పార్టీ ప్రేరేపిత హత్యాయత్నమని నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం అధ్యక్షుడు ఆశ్రిత్ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నెల్లూరు జిల్లా రాజకీయాలు ఆంధ్ర రాష్ట్రంలో చాలా ప్రత్యేకమైనవి, హుందాతనానికి పెట్టింది పేరు అన్నారు. దశాబ్దాలుగా ఎన్నో రాజకీయ కుటుంబాలు జిల్లా లో రాజకీయాలు చేస్తున్నాయని, అందులో ఒకటి నల్లపరెడ్డి కుటుంబం అన్నారు. ప్రజలకు దగ్గరగా వివాదాలకు దూరంగా ఎంతో హుందాగా రాజకీయాలు చేశారన్నారు. మూడు రోజుల ముందు ఎంతో పాశవికంగా అమానుషంగా అధికారం అడ్డంపెట్టుకుని వారు ఇంట్లో లేని సమయం లో వారి ఇంటి మీద దాడి చేశారని తెలిపారు. ఆ సమయంలో ఇంట్లో 85 వయస్సు గల వృద్ధురాలు అయినటువంటి వారి తల్లి ఉన్నారని అయినప్పటికీ జాలి దయ లేకుండా ఆవిడని బయటకు లాగి చివరికి ఆవిడ ఉంటున్న గదిని కూడా ధ్వంసం చేశారు. వారి కుటుంబసభ్యులు ఉన్న ఫోటోలు ధ్వంసం చేసి బూటు కళ్ళతో తొక్కారని పేర్కొన్నారు. నగరంలో ఎంతో పవిత్రమైన బారాషహీద్ దర్గా లో రొట్టెల పండుగ జరుగుతుంది మరి ముఖ్యంగా ఆరోజు షాడో సీఎం లోకేష్ నగరం లో పర్యటిస్తున్నారు మరి ఇన్ని కార్యక్రమాలు జరుగుతున్న కూడా సుమారు 100-200 మంది రౌడీ మూక వచ్చి దాడి చేస్తుంటే పోలీస్ శాఖ ఏం భద్రత కల్పిస్తున్నారో ప్రజలందరూ గమనిస్తున్నారని తెలిపారు. కొత్తతరం యువత రాజకీయలలో ఎదగాలని ప్రజలకు ఎనలేని సేవ చేయాలని చాలామంది కోరుకుంటారని ఈ దుశ్చర్య వల్ల వారు భయభ్రాంతులు గురయ్యి కేవలం డబ్బు ఉన్నవారే ఈ రంగం లో రాణించగలరు వారు ఆత్మస్థైర్యం కోల్పోతున్నారు.పోలీస్ శాఖ గోవర్ధన్ రెడ్డిపైన వారి అనుచరులపైన అక్రమ కేసులు, సిట్ విచారణలు, వెంట వెంటనే పిటి వారెంట్లు వేసే మీద పెట్టే శ్రద్ధ నగర నడిబొడ్డులో ఇంతటి దారుణమైన కాండ జరుగుంతుంటే ఎక్కడ ఉన్నారో ప్రజలందరూ గమనిస్తున్నారు. దాడి చేసిన వీడియో చూస్తే అందులో ఎక్కువ భాగం 20-25 సంవత్సరాలు వయసు ఉన్న విద్యార్థులు యువత మాత్రమే ఉన్నారు, మీ నీచమైన రాజకీయాల కోసం వారిని వాడుకొని వారి భవిష్యత్తు నాశనం చేయడం వైయస్ఆర్ విద్యార్థి విభాగం తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. నెల్లూరు రూరల్ అధ్యక్షుడు రోహిత్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంటిపై దాడి అత్యంత దుర్మార్గమ న్నారు. 85 ఏళ్ల ప్రసన్నకుమార్ రెడ్డి మాతృమూర్తి ఇంట్లో ఉండగా ఆమెని భయభ్రాంతులకు గురి చేసేలా దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. ప్రసన్నకుమార్ రెడ్డి ఇంటిపై జరిగిన దాడికి విద్యార్థి విభాగం సంఘీభావం తెలియజేసినట్లు పేర్కొన్నారు. ఈ దాడిలో అధికార పార్టీ విద్యార్థులు, యువతను భాగస్వామ్యం చేయడం రాజకీయ లాభం కోసం యువతను వాడుకోవడమే లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు. నగర అధ్యక్షుడు ఎండీ తౌఫిక్ మాట్లాడుతూ.. మూడు రోజుల కిందట మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ఇంటిపై జరిగిన దాడికి నెల్లూరు జిల్లా ఉలిక్కిపడిందన్నారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత ఏ నాయకుడి ఇంటిపై కూడా ఇలాంటి దాడి ఎప్పుడు చూడలేదని చెప్పారు. కూటమి ప్రభుత్వం ఇలాంటి దాడుల్లో విద్యార్థులను, యువతను భాగస్వామ్యం చేసి వారి జీవితాలను చిన్నాభిన్నం చేస్తుందని చెప్పారు. రాజకీయాల్లో విమర్శలు ప్రతి విమర్శలు సర్వ సాధారణమని విమర్శ చేసినప్పుడు ప్రతి విమర్శ చేయలే కానీ దాడులు సరైన పద్ధతి కాదు అన్నారు. రాబోయే రోజుల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది అప్పుడు ఈ దాడిలో పాల్గొన్న ప్రతి ఒక్కరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర విద్యార్థి భాగం కార్యదర్శి శ్రీ సతీష్ బాబు, కొవ్వూరు నియోజకవర్గం అధ్యక్షులు జెడ్డా సాయికుమార్, విద్యార్థి భాగం నాయకులు చంద్ర, లోకేష్, నయన్ తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ ఎంపీడీఓగా మునిరత్నం బాధ్యతలు



**అనుమసముద్రంపేట, మేజర్ న్యూస్ :** ఏఎస్ పేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో డిప్యూటీ ఎంపీడీవోగా ఎన్.ముని రత్నం శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గూడూరు డివిల్‌పిఓ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పని చేస్తూ పదోన్నతి పై డిప్యూటీ ఎంపీడీవోగా ఏఎస్ పేటకు బదిలీపై వచ్చినట్లు తెలిపారు మండలంలోని గ్రామాల్లో సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

సూర్య

విలేకర్లు కావలెను
తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.
కావలసిన సెంటర్లు
నెల్లూరు జిల్లాలోని సంగం, కొడవలూరు, మనుబోలు, అల్లూరు, దగదర్తి, కొండాపురం, కలిగిరి, కలవాయి, విడవలూరు, ఇందుకూరుపేట, కోవూరు, నెల్లూరు పట్టణంలోని దర్గామిట్ట, స్టోన్ హౌస్‌పేట, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను
మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.
నేటి దినపత్రిక సూర్య కార్యాలయం
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా,
కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు
9000118811, 9000483583

# అమ్మవారికి శాకాంబరీ అలంకారం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** దుర్గామిట్టలోని శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానమందు శుక్రవారం ఆషాఢ మాసం సంబంధించి వెయ్యి కిలో లతో వివిధ రకములైన పండ్లు, కూరగాయలతో శ్రీ అమ్మ వారికి శాకాంబరీ అలంకారం చేశారు. ఇందులో భాగంగా శ్రీ కాళికా మాతను చిక్కుడు గింజలు, కలకాయలతో అలంకరించారు. ఈ అలం కరణ వెనుక ఉన్న ముఖ్య ఉద్దేశం ఏమిటంటే ప్రజలందరికీ ఆహార కొరత లేకుండా చూడాలని అలాగే ప్రకృతి లో లభించే ఆహార పదార్థాములకు ప్రాధాన్యత ఇవ్వాలని శాకాంబరీ అలంకారం చేయడం జరుగుతుంది. శాకాంబరీ దేవి అలంకారంతో శ్రీ అమ్మవారిని పూజించడం వలన భక్తుల కోరికలు నెరవేరుతాయని వారి జీవితాలలో సుఖశాంతులు నెలకొంటా యని విశ్వసిస్తారు. రాహుకాల దీపాలు వెలిగించి శ్రీ శాకాంబరీ అమ్మవారికి సామూహిక లలితా సహస్రనామ పారాయణం భక్తుల చే జరిపించారు. పై కార్యక్రమంకు భక్తులు విశేషంగా వచ్చారు. భక్తులకు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆలయ సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి కోవూరు జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

# గంధమహొత్సవ పోస్టర్ ఆవిష్కరణ



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** అనంతసాగరం మండల కేంద్రంలో వెలసి ఉన్న శ్రీశ్రీశ్రీ హజరత్ సయ్యదినా కరీముల్లా షా ఖాదరి రహమతుల్లా వారి 132 వ గంధమహొత్సవ పోస్టర్ ను శుక్రవారందర్గా కమిటీ ముతవల్లి షేక్ సలవుద్దీన్, ఖాజీ షేక్ మొహమ్మద్ అలీ, ఆవిష్కరించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.. 15వ తేదిన సందల్ మాలి, 16 వ తేదిన గంధం, ఖవ్వాలి, 17 వ తేదిన తహలీల్ ఫాతెహ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాగరం ఎంపీటీసీ బుజ్జమ్మ, తెలుగుదేశం నాయకులు మెటుకూరు మనోజ్ రెడ్డి తెలుగుదేశం పార్టీ మైనారిటీ నాయకులు ఖాసీం బాషా, దర్గా కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నెల్లూరు సెంట్రల్ జైల్లో టీబీ పై అవగాహన

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఇంటెన్సిఫైడ్ టీడీ క్యాంపెయిన్ (టిబి ముక్తభారత్ అభియాన్) కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నెల్లూరు జిల్లా సెంట్రల్ జైల్లో నెల్లూరు జిల్లా లెప్రసీ ఎయిడ్స్, టీబీ అధికారి డాక్టర్ ఎస్‌కె ఖాదరవల్లి, నెల్లూరు జైల్ సూపరింటెండెంట్ డాక్టర్ సన్యాసిరావు, డిప్యూటీ సూపరింటెండెంట్ మహేష్ ఆధ్వర్యంలో జైల్లో ఉన్న ఖైదీలకు టీబీ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ.. ఎవరికైతే ఎడతెరప లేకుండా దగ్గు, జ్వరం ఆకలి లేకపోవడం, ఆల్కహాల్ తీసుకోవడం, మధుమేహ వ్యాధిగ్రస్తులు, 60 సంవత్సరాల పైబడిన వారు ఎవరైతే ఉంటారో వారందరూ కూడా కఫం పరీక్షలు చేయించుకోవాలని ఒకవేళ కఫం పరీక్షల్లో క్షయ వ్యాధిని నిర్ధారణ అయితే క్షయ వ్యాధికి మందులు అన్ని ప్రాథమిక, అర్బన్ ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా ఇవ్వబడతాయని చెప్పారు. టీబీ వ్యాధి గురించి టీబీ వ్యాధి చికిత్స విధానం గురించి పూర్తిస్థాయిలో



వివరించారు. అంతేకాకుండా ఎవరికైతే సిమ్టమ్స్ ఉన్నాయో వారందరి దగ్గర నుంచి కూడా కఫమును సేకరించి టిబి పరీక్షకు పంపించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా జైలు సిబ్బంది టిబి నివారణ సిబ్బంది పాల్గొన్నారు.

# దోమల నివారణ జరగాలి : ఆఫీసర్ సుధాకర్ రెడ్డి



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** దోమల నివారణ జరగాలని నెల్లూరు డివిజన్ మలేరియా సబ్ యూనిట్ బ్రహ్మదేవి జడ్పీ ఆఫీసర్ సుధాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని బ్రహ్మదేవం జడ్పీ హైస్కూల్ నందు వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో డెంగ్యూ మాసోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించింది. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ నెల అంతా డెంగ్యూ మాసోత్సవం జరుగుతున్నట్లు అధికారులు తెలిపారు. విద్యార్థులకు కీటక జనిత వ్యాదుల పట్ల అవగాహన కలిగించారు. విద్యార్థులకు నీరు, గాలి, పరాన్న జీవులు, (నులిపురుగులు తదితరాలు), దోమలు, ఈగలు (కీటకాల) ద్వారా సంభవించే వ్యాదులపై అవగాహన కల్పించారు. దోమలు పుట్టకుండా చూసేందుకు ఫ్రైడే డ్రైడే పాటించాలని ఆయన అన్నారు. దోమలు కుట్టకుండా ఉండేందుకు దోమతెరలు వాడాలని పేర్కొన్నారు. చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవడంతోపాటు మాస్కులు ధరించడం ద్వారా అంటువ్యాదులను అరికట్టవచ్చన్నారు. ప్రతీ శుక్రవారం డ్రైడే గా పాటించి దోమలు పుట్టకుండా చేయాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్ ఈ ఓ శాస్త్రి, హెచ్‌వి ప్రమీల, ఉపాధ్యాయులు, ఆరోగ్య సహాయకులు బాలకృష్ణ, రాజగోపాల్, ఏఎన్ఎం ఉష, చంద్రకళ, ఎం ఎల్ హెచ్ పి అమృత, ఆషాలు, తదితరులు పాల్గొన్నారు.

## తడి చెత్తను పరిశీలించిన ఎంపీడీవో

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** ప్రతి ఇంటి నుండి హరిత రాయబారుల సహకారంతో తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా సేకరించి ఎస్‌డబ్ల్యూపీసీ కేంద్రాల ద్వారా వర్మీ కంపోస్ట్ తయారు చేయడానికి గ్రామపంచాయతీ పాలకవర్గం, పంచాయతీ కార్యదర్శి కృషి చేయాలని ఎంపీడీవో కోరారు. ఈరోజు కొత్తపల్లి గ్రామపంచాయతీలో జరుగుతున్న పారిశుధ్య పనులను ఆయన పర్యవేక్షించారు. హరిత రాయబారులు ప్రతి ఇంటి నుండి చెత్త సేకరించి ట్రై సైకిల్ ద్వారా ఎస్‌డబ్ల్యూపిసి కేంద్రాలకు తరలించడాన్ని శుక్రవారంఎంపీడీవో ఐజాక్ ప్రవీణ్, డిప్యూటీ ఎంపీడీవో రామచంద్రయ్య పరిశీలించారు. గ్రామంలోని ప్రజలు గ్రీన్ అంబాసిడర్లు (హరిత రాయబారులు) రెండు రోజులకు ఒకసారి ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరిస్తున్నట్లుగా తెలిపి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీవో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పారిశుధ్య నిర్వహణ గురించి గ్రీన్ అంబాసిడర్లు ప్రతి ఇంటిని సందర్శిస్తున్నారా అని అలాగే వారానికి




రెండుసార్లు చెత్తను సేకరిస్తున్నారా అని మొబైల్ ఫోన్ల ద్వారా సమాచారం అడిగినప్పుడు ఒకటి నెంబరు ప్రెస్ చేసి సంతృప్తి వ్యక్తం చేసినప్పుడు మాత్రమే హరిత రాయబారులు పనిచేసినట్లుగా గుర్తిస్తారని కాబట్టి వారు కష్టపడి పని చేస్తున్నందున ఈ విషయంలో అందరూ సహకరించాలని కోరారు. పంచాయతీ కార్యదర్శి రమణారావు, సర్పంచ్ ఓబులమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కులగనకు గెజిట్ నోటిఫికేషన్ పై హర్షం వ్యక్తం

- చేసిన బీసీ భవన్ అధ్యక్షులు అద్దంకి ప్రభాకర్

**కావలి, మేజర్‌న్యూస్ :** జనగణనకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడం అర్హనీయమై బీసీ ఐక్యత భవన్ రాష్ట్ర అధ్యక్షులు అద్దంకి ప్రభాకర్ శుక్రవారం తెలిపారు. స్థానిక జీడి కాంప్లెక్స్‌లో పాత్రికేయుల సమావేశం నిర్వహించి అనంతరం వారు మాట్లాడుతూ, జన గణ మన చేపట్టేందుకు ఆంధ్రప్రదేశ్ అనుమతి ఇవ్వడంతో బీసీలు జనాభా ప్రకారం రాజకీయ ఉద్యోగాల్లో మరి ఇతర కార్యక్రమాల్లో జనాభా ప్రకారం రిజర్వేషన్ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. 16వ జనాభా లెక్కల సేకరణ డిజిటల్ యాప్ ద్వారా సర్వే చేసిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్లో బీసీలు పూర్తిస్థాయిలో సర్వే చేసి రాజకీయ ఎదుగుదలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 45వాతం రిజర్వేషన్ కల్పించి బీసీలను రాజకీయంగా ఎదుగుదలకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు. బీసీ ఐక్యత భవన్ కార్యదర్శి దాసరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జనగణ ప్రకారం బీసీలకు రాజకీయ భవిష్యత్తు కల్పించాలని బీసీలు ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు మున్సిపల్ చైర్మన్గా ప్రాంతీయ జాతీయ పార్టీలు కల్పి అవకాశం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు గంగాధర్ పాల్గొన్నారు.

## ఈకేవైసీ ని పూర్తి చేసుకోండి : వ్యవసాయ అధికారి

**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** మండలంలోని రైతులు సచివాలయాల్లో ఉన్న రైతు సేవా కేంద్రాలకు వెళ్లి ఈకేవైసీ పూర్తి చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు తెలిపారు అన్నదాత సుఖీభవ కు మండలములో మొత్తం 8239 నమోదు చేయగా అందులో 5311 ఈ కేవైసీ పూర్తి చేయవలెనని జాబితా వచ్చినట్లు తెలిపారు అందులో ఇప్పటి వరకు 5186 ఈ కేవైసీ పూర్తి చేయడం జరిగినది. మిగతా 38 రైతులు రైతుసేవా కేంద్రాలలో వున్న సిబ్బందిని కలిసి పరిశీలించు కొని ఈ కేవైసీని పూర్తి చేసుకోవాలని సూచించారు. అలాగే కౌలు రైతులు వీఆర్వో వద్ద కౌలు కార్డు చేయించుకొని 13వ తేదీ లోగా తిరిగి అన్నదాత సుఖీభవకు నమోదు చేసుకొనవచ్చునని పేర్కొన్నారు కావున ఇంకా అన్నదాత సుఖీభవ కు అర్హులై యుండి అనగా పట్టాదారు పాసుపుస్తకం 1బి ఉండి ఆధార్ పొంది ఈ కేవైసీ చేయించుకొన్న ప్రతీ ఒక్కరు సిబ్బందిని కలిసి అన్నదాత సుఖీభవకు 13వ తేదీలోగా నమోదు చేయించు కొనవలసినదిగా కోరారు.

## రైతులకు యూరియా పంపిణీ

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన అనంతసాగరంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రంలో మండల వ్యవసాయ అధికారి శైలజ కుమారి రైతులకు యూరియా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండలంలో యూరియా కొరత లేదని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సీఈవో పాపిశెట్టి బాబు, తదితరులు పాల్గొన్నారు.

## కోకావారి పాలెంలో సుపరిపాలన తొలిఅడుగు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు పంచాయతీ పరిధిలోని కోకా వారి పాలెం గ్రామంలో సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ ల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఇంటింటికి తిరిగి తెలుగుదేశం పరిపాలన సంవత్సర కాలం పూర్తి అయిన సందర్భంగా సుపరిపాలన తొలి అడుగు కరపత్రాలను పంపిణీ చేశారు ఇంటింటికి తిరిగి సంవత్సరం రోజుల్లో తెలుగుదేశం ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల వివరాలు ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తప్పక నెరవేరుస్తుందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ జూపల్లి రాజారావు చేబ్రోలు వసంతరావు మహేష్ యాదవ్ ఎం ఎస్ నాయుడు జి వెంగయ్య షేక్ షరీఫ్ షేక్ మహబూబ్ బాషా భోజనపు ఆనంద్ పి అంకయ్య శ్రీనివాసులు టీవెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## రేవూరు మద్యం షాపు పక్కనే బెల్ట్ అమ్మకాలు

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** అనంతసాగరం మండలం నాలుగు మద్యం షాపులు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ క్రమంలో రేవూరు గ్రామంలోని రాష్ట్ర ప్రభుత్వం మద్యం దుకాణం మంజూరు చేసింది. నిబంధనలు విరుద్ధంగా మద్యం షాప్ పక్కనే కూల్ డ్రింక్ షాప్ ఉండకూడదని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ఆదేశాలు మాకు వర్తించవని మద్యం వ్యాపారస్తులు తమకు అనుకూలంగా ఉండే వ్యక్తులను కూల్ డ్రింక్ షాప్ వసతి కల్పించారు. ఈ కూల్ డ్రింక్ షాపులోనే జోరుగా బెల్టు దందా కొనసాగుతున్నది సమాచారం. మద్యం దుకాణం మూసేసిన నిరంతరంగా కూల్ డ్రింక్ షాప్‌లో మద్యం అమ్మకాలు జరుగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మద్యం దుకాణ వ్యాపారస్తులు కూల్ డ్రింక్ షాపుకు మద్యం సీసాలను తరలించి అధిక రేట్లు అమ్ముతున్నారు. గ్రామస్తులు ఎక్సైజ్ అధికారులకు బెల్టు షాపు, మద్యం అధిక ధరలపై సమాచారం అందించిన మౌనంగా ఉండడం పై ముడుపులు అందినట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా కూల్ డ్రింక్ షాప్ పెట్టిన మద్యం షాపు సీజ్ చేస్తామని హెచ్చరించిన పట్టించుకోవడం. ఇకనైనా ఎక్సేంజ్ అధికారులు మౌనం వీడి కూల్ డ్రింక్ షాప్ ఎత్తివేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## జడ్పీ హైస్కూల్‌కు కెనరా బ్యాంక్ దాతృత్వం

- 10 లక్షలతో కంప్యూటర్లు కొనుగోలుకు గ్రీన్ సిగ్నల్
- అభినందించిన రాష్ట్ర ప్రభుత్వం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలోని ఈదురు ఈశ్వరమ్మ జడ్పీ ఉన్నత పాఠశాలకు సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా కెనరా బ్యాంక్ యాజమాన్యం విద్యార్థిని, విద్యార్థులకు అవసరమైన కంప్యూటర్లను ఉచితంగా అందజేసేందుకు శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యంలోదాతృత్వాన్ని చాటుకుంది. బ్యాంకు రీజినల్ మేనేజర్అడారి నాగరాజు ఈ విషయాన్ని శుక్రవారం తెలిపారు. సిఎస్ఆర్ విధులు కింద సుమారు పది లక్షల రూపాయలు జడ్పీ హైస్కూల్‌కు ఖర్చు పెడుతున్నారు. కంప్యూటర్లు కొనుగోలుకు కెనరా బ్యాంక్ యాజమాన్యం సిగ్నల్ ఇచ్చింది. రెండు రోజుల క్రితం జడ్పీ హైస్కూల్లో జరిగిన కార్యక్రమంలో కంప్యూటర్లు కొనుగోలు శాంక్షన్ ఆర్డర్ కాపీలను ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి అందజేశారు. నిధులు మంజూరు కాగా పది రోజుల్లో కంప్యూటర్లు జడ్పీ హైస్కూల్ కు చేరుస్తామని ఎమ్మెల్యేకి చెప్పారు. పేద విద్యార్థులకు తమ వంతు సహకారం అందిస్తున్నట్లు రీజినల్ మేనేజర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం కెనరా బ్యాంక్ అధికారులబృందాన్ని అభినందించింది. అదేవిధంగా విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థి సంఘాలు హర్షం వ్యక్తం చేయడం జరిగింది.